# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

అమరావతి,హైదరాబాద్, సంపుటి : 01, సంచిక : 352, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు (6281773157) గురువారం - 06 - మార్చి - 2025


## 'అమెరికాతో ఎలాంటి యద్ధానికైనా మేం సిద్ధం'..
## ట్రంప్‌కు ధీటుగా బదులిచ్చిన చైనా



బీజింగ్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన దిగుమతి సుంకాల ప్రకటనపై చైనా ధీటుగా బదులిచ్చింది. అమెరికాతో ఎలాంటి యుద్ధానికైనా మేం సిద్ధమని స్పష్టం చేసింది. అదే సమయంలో అమెరికా నుంచి చైనాలో దిగుమతయ్యే ఉత్పత్తులపై సుంకం విధిస్తున్నట్లు తెలిపింది. ట్రంప్ నిర్ణయంపై చైనా విదేశీ మంత్రిత్వశాఖ అధికార ప్రతినిధి లిన్ జియాన్ ఘాటు వ్యాఖ్యలే చేశారు. ట్రంప్ దిగుమతి సుంకం ప్రకటనపై అమెరికా మీడియా సంస్థ ది న్యూయార్క్ టైమ్స్ అడిగిన ప్రశ్నకు

## ఎవరు నటిస్తున్నారో తెలుసు.. మీనాక్షి మరో వార్నింగ్



హైదరాబాద్: "ఎవరి పనితీరు ఎంటో నాకు తెలుసు. ఎవరు పనిచేస్తున్నారో, ఎవరు నటిస్తున్నారో తెలుసు. పార్టీ కోసం సమయం కేటాయించాలి. అంతర్గత విషయాలు బయట చర్చించొద్దు" అంటూ కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జ్ మీనాక్షినటరాజన్ మరోసారి హెచ్చరించారు. పీసీసీ చీఫ్ మహేష్‌గౌడ్ అధ్యక్షతన గాంధీభవన్‌లో ఆదిలాబాద్ కాంగ్రెస్ నేతలతో సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలకు మీనాక్షి దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల

## చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు



ఏపీకి పని చేసిన వ్యక్తిని తెలంగాణకు నియమిస్తే న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్న

కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణ వరప్రదాయిని అన్న హరీశ్ రావు

హైదరాబాద్, : చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ఏపీ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన భవన నిర్మాణం




- ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో తెలుగు రాష్ట్రాల్లో పలు సేవా కార్యక్రమాలు
- సేవా కార్యక్రమాలను ఆపన్నులకు చేరువచేసేందుకు విజయవాడలో నూతన భవనం
- జీంప్లస్ 5 విధానంలో ట్రస్ట్ భవన్ నిర్మాణం
- తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం..
## దీన్ని ఏమాత్రం అంగీకరించం : విజయ్




ఎంపీ స్థానాల పునర్విభజనపై హీరో విజయ్ ఆందోళన

జనాభా లెక్కల ఆధారంగా ఎంపీ స్థానాల పునర్విభజన చేయాలనుకుంటున్న కేంద్రం

దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందన్న విజయ్

యూపీ, బీహార్ వంటి రాష్ట్రాల్లో స్థానాలు పెరిగితే సహించబోమని హెచ్చరిక

**న్యూఢిల్లీ,:** దక్షిణాదిరాష్ట్రాల్లో డీలిమిటేషన్ సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్?ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో

## బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

- తాడేపల్లిలోని వైసీపీ కార్యాలయంలో జగన్ మీడియా సమావేశం
- అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదని ఆగ్రహం
- అందుకే మీడియా ముందుకు వచ్చామన్న మాజీ సీఎం
- ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదని ఎద్దేవా
- ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది బోడి సున్నా అంటూ విమర్శ
- ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ: పవన్ పై జగన్ కామెంట్స్
- ఈ సందర్భంగా జనసేనానిపై ఘాటు వ్యాఖ్యలు

పవన్ తన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచారంటూ ఎద్దేవా



**అమరావతి,:** 'బాబు ష్యూరిటీ.. భవిష్యత్తుకు గ్యారెంటీ' అని ఎన్నికల్లో ప్రచారం చేసిన చంద్రబాబు ఇప్పుడు మోసం తప్ప ఏమీ చేయడం లేదని వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈరోజు తాడేపల్లిలోని తమ పార్టీ కార్యాలయంలో ఆయన మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ మాట్లాడుతూ... అసెంబ్లీలో ప్రతిపక్షం మాటలు వినే పరిస్థితి లేదన్నారు. అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని

## సీఎం చంద్రబాబును కలిసి ఆశీస్సులు అందుకున్న ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ విజేత శ్రీనివాసులు నాయుడు

- ఇటీవల ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికలు
- ఘనవిజయం సాధించిన పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు
- నేడు ఉండవల్లిలో ముఖ్యమంత్రిని కలిసిన వైనం
- తన విజయానికి కూటమి సహకరించిందంటూ చంద్రబాబుకు ధన్యవాదాలు
- శ్రీనివాసులు నాయుడిని అభినందించిన చంద్రబాబు






ఇటీవల జరిగిన ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పీఆర్టీయూ అభ్యర్థి గాదె శ్రీనివాసులు నాయుడు ఘనవిజయం సాధించిన సంగతి తెలిసిందే. శ్రీనివాసులు నాయుడు ఉండవల్లిలో సీఎం చంద్రబాబును కలిసి ఆశీస్సులు అందుకున్నారు. తన విజయానికి అన్ని విధాలా సహకారం అందించారంటూ ముఖ్యమంత్రికి, కూటమి నేతలకు ధన్యవాదాలు తెలిపారు.

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?



పోలవరం ప్రాజెక్టు నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అంటూ షర్మిల వ్యాఖ్యలు

ఈ కుట్రకు కర్త, కర్మ, క్రియ జగనే అంటూ విమర్శలు

పోలవరంపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టీకరణ

**అమరావతి,:** పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే

## 8న ప్రకాశంలో రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమం



- ప్రకాశం జిల్లా మార్కాపురంలో 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు
- అధికారులతో మంత్రులు సవిత, అనిత, సంధ్యారాణి సమీక్ష
- సమన్వయంతో మహిళా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ఆదేశం

**అమరావతి,:** ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని

## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు..



42 ఏళ్ల తర్వాత ప్రత్యేక సురేఖ ప్రత్యేక చొరవతో కాళేశ్వరం ఆలయంలో మహా కుంభాభిషేకం

మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ

తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు ధన్యవాదాలు

**న్యూఢిల్లీ,:** తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి
# రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

- అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్
- అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..
- కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..
- లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..
- రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం,



హైదరాబాద్ : భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితికి తెలంగాణను సీఎం రేవంత్ రెడ్డి తీసుకొచ్చారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. రూ. 30 వేల కోట్ల నిధుల సమీకరణ కోసం తాజాగా హైదరాబాద్‌లోని విలువైన భూములను అడ్డికిపావుశేరు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు

## భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలి...
## 2028లో బీసీ నేత సీఎం కావడం ఖాయం



తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందని రేవంత్ భ్రమపడుతున్నారన్న మల్లన్న

కులగణనపై రేవంత్ తో తాను చర్చకు సిద్ధమని వ్యాఖ్య

కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్న

## ఎవరు నటిస్తున్నారో తెలుసు.. మీనాక్షి మరో వార్నింగ్

మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశంలో మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క పాల్గొన్నారు. కాంగ్రెస్ అనుబంధ సంఘాల నేతలకు మీనాక్షి దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ నియోజకవర్గాల వారీగా నిర్వహిస్తున్న సమీక్షల్లో భాగంగా మంగళవారం గాంధీభవన్‌లో మెదక్, మల్కాజ్‌గిరి స్థానాల పరిధిలోని పార్టీ నేతలతో ఆమె విడివిడిగా సమావేశయిన సంగతి తెలిసిందే. పార్టీ లైన్ ప్రకారమే ఎవరైనా వెళ్లాల్సి ఉంటుందని, గీత దాటితే ఊరుకునేది లేదని తేల్చి చెప్పారు. పార్టీకి వ్యతిరేకంగా ఎవరు బహిరంగ వ్యాఖ్యలు చేసినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. పార్టీలో అందరికీ అవకాశాలు కల్పిస్తామని, పదేళ్లుగా పార్టీ జెండాను భుజాన మోసిన వారికి తొలి ప్రాధాన్యత ఉంటుందని మీనాక్షి నటరాజన్ హామీ ఇచ్చారు. ఫ్లెక్సీల్లో ఫొటోలు కనిపిస్తే సరిపోదని, ప్రజల మధ్యలో ఉండాలని దిశానిర్దేశం చేశారు. పార్టీలో సామాజిక న్యాయం అమలు చేస్తామని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కులగణన, ఎస్సీ వర్గీకరణలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు.

## చంద్రబాబు చేతికింది మనుషులను తెలంగాణ సలహాదారుగా నియమించారు

**హైదరాబాద్, :** చంద్రబాబునాయుడి చేతికింది మనుషులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు తెలంగాణ రాష్ట్ర నీటి సలహాదారులుగా నియమించారని బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు విమర్శించారు. 2014 నుండి 2019 వరకు చంద్రబాబు ఏపీ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఆ రాష్ట్రానికి నీటి పారుదల కార్యదర్శిగా ఉన్న వ్యక్తిని ఈరోజు తెలంగాణకు సలహాదారుగా నియమిస్తే మనకు న్యాయం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. ఆయన సిద్దిపేట నియోజకవర్గం చిన్నకోడూరు మండలం చంద్లపూర్‌లోని రంగనాయకసాగర్ ప్రాజెక్టును పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కాళేశ్వరం ప్రాజెక్టు తెలంగాణకు వరప్రదాయిని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు కుంగిందని చెప్పిన వారు ఈ నీరు ఎలా వచ్చిందో చెప్పాలని ప్రశ్నించారు. రంగనాయకసాగర్‌లోకి కాళేశ్వరం పంప్ హౌస్‌ల ద్వారా నీటిని విడుదల చేసినందుకు ఉత్తమ్ కుమార్ రెడ్డికి ఆయన ధన్యవాదాలు తెలిపారు. పంట ఎండిపోతుందని తాను విజ్ఞప్తి చేయగా, తన విన్నపం మేరకు ఒక టీఎంసీ నీటిని విడుదల చేశారని తెలిపారు. గత ప్రభుత్వం చేసిన మంచి పనులను కాంగ్రెస్ ప్రభుత్వం తుడిచిపెట్టాలని చూస్తోందని విమర్శించారు. అధికారంలో ఎవరు ఉన్నా ప్రజలకు నష్టం చేయకూడదని హితవు పలికారు. కాళేశ్వరం అంతా బాగుందని, మేడిగడ్డలో ఏడు బ్లాకులు ఉంటే ఒక బ్లాక్‌లో మాత్రమే పిల్లర్ కుంగిపోయిందని చెప్పారు. కానీ గోరంతను కొండంత చేసి బురదజల్లే ప్రయత్నం చేశారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 15 నెలలు అవుతోందని, ఇప్పటికైనా పెండింగులో ఉన్న పంట కాలువలను పూర్తి చేయాలని సూచించారు.

## మంత్రి కొండా సురేఖపై సోనియా గాంధీ ప్రశంసలు..

**న్యూఢిల్లీ,:** తెలంగాణ దేవదాయ శాఖ మంత్రి కొండా సురేఖను కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ ప్రశంసించారు. దక్షిణ కాశీగా పేరొందిన తెలంగాణలోని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం ఆలయంలో 42 ఏళ్ల తర్వాత ప్రత్యేక చొరవతో సురేఖ మహా కుంభాభిషేకం నిర్వహించడమే ఇందుకు కారణం. కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి మహా కుంభాభిషేకం ఘనంగా నిర్వహించడం హర్షణీమంటూ మంత్రికి సోనియా లేఖ రాశారు. ఈ సందర్భంగా తనకు త్రివేణి సంగమం పవిత్ర జలాలను, ప్రసాదాన్ని పంపించినందుకు కొండా సురేఖకు లేఖ ద్వారా సోనియా ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. అలాగే కాళేశ్వర, ముక్తీశ్వరస్వామి స్థల విశిష్టతను, ప్రాశస్త్యాన్ని తెలియజేసినందుకు మంత్రిని అభినందించారు. కాగా, 1982లో తొలిసారి కాళేశ్వర, ముక్తీశ్వర ఆలయ జీర్ణోద్ధరణ జరిగిన సమయంలో ఇక్కడ మహా కుంభాభిషేకం నిర్వహించారు. ఆ తర్వాత మళ్లీ 42 ఏళ్ల తర్వాత ఫిబ్రవరి 7 నుంచి 10వ తేదీ వరకు మహా కుంభాభిషేకం వేడుకలను నిర్వహించారు.

## భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలి... 2028లో బీసీ నేత సీఎం కావడం ఖాయం

**హైదరాబాద్, :** ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న (చింతపండు నవీన్ కుమార్)ను కాంగ్రెస్ పార్టీ నుంచి సస్పెండ్ చేసిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పీసీసీ అధ్యక్షుడిపై ఒత్తిడి చేసి తనను రేవంత్ సస్పెండ్ చేయించారని మండిపడ్డారు. తనను సస్పెండ్ చేస్తే బీసీ ఉద్యమం ఆగిపోతుందననే భ్రమల్లో నుంచి రేవంత్ బయటకు రావాలని అన్నారు. బీసీలకు రాజ్యాధికారం ఎందుకు రాదో చూస్తామని చెప్పారు. రేవంత్ కు నచ్చకపోయినా... 2028లో బీసీ నేత ముఖ్యమంత్రి కావడం ఖాయమని అన్నారు. ఈడబ్ల్యూఎస్ కోటాకు ఇబ్బంది ఉండకూడదనే ఉద్దేశంతోనే కులగణనను తప్పుగా చూపారని చెప్పారు. 90 ఏళ్ల తర్వాత కులగణన చేస్తే చప్పట్లు కొట్టేవాడు ఒకడు కూడా లేదని అన్నారు. కులగణనపై రేవంత్ తో చర్చకు తాను సిద్ధమని చెప్పారు. పక్కనున్న వాళ్లు బానిసలుగా బతకాలనేది రేవంత్ వ్యక్తిత్వమని విమర్శించారు. రేవంత్ చేసిన కులగణన చిత్తు కాగితంతో సమానమని అన్నారు. కాంగ్రెస్ పార్టీలో కేవలం అగ్రవర్ణాలకు మాత్రమే అంతర్గత ప్రజాస్వామ్యం ఉందని మల్లన్న అన్నారు. కోమటిరెడ్డి బ్రదర్స్ కు ఒక న్యాయం... తనకు ఒక న్యాయమా? అని ప్రశ్నించారు. వి.హనుమంతరావు, అంజన్ కుమార్ యాదవ్ వంటి నేతలకు కాంగ్రెస్ లో స్వేచ్ఛ లేదని అన్నారు. పప్పు, బెల్లం మాదిరి రెడ్లు కార్పొరేషన్ పదవులను పంచుకున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి, ప్రధాని మోదీ ఒకరికొకరు సహకరించుకుంటున్నారని మల్లన్న ఆరోపించారు. చేవెళ్ల, మహబూబ్ నగర్, మల్కాజిగిరి ఎంపీ స్థానాలను బీజేపీ గెలుచుకోవడానికి రేవంత్ సహకరించాఎంపీలను గెలిపించుకోలేని రేవంత్ రెరని ఆరోపించారు. మహబూబ్ నగర్, మల్కాజిగిరి స్థానాల నుంచి డ్డి... తనను గెలిపించారా? అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో బలమైన కేసీఆర్ తో తాను కొట్లాడినప్పుడు రేవంత్ ఎక్కడున్నారని ప్రశ్నించారు. రేవంత్ కూర్చున్న ముఖ్యమంత్రి కుర్చీకి పునాది పడటానికి తానే కారణమని చెప్పారు.

## ఎన్టీఆర్ ట్రస్ట్ సేవా కార్యక్రమాలను ఏపీ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు నూతన భవన నిర్మాణం

అమరావతి,: ప్రజాసేవే ధ్యేయంగా, ఆపన్నులకు అండగా నిలుస్తూ సమర్థవంతమైన సేవలు అందిస్తున్న ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ భవన్ విజయవాడలో ఏర్పాటు కానుంది. ట్రస్ట్ స్థాపించాక హైదరాబాద్ కేంద్రంగా ట్రస్ట్ ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. ఈ సేవా కార్యక్రమాలను ఏపీ ప్రజలకు మరింత చేరువ చేసేందుకు వీలుగా రాష్ట్రంలో నూతన భవనం నిర్మించబోతున్నారు. విజయవాడలోని టీచర్స్ కాలనీ, సాయిబాబా టెంపుల్ జంక్షన్ రోడ్డులో జీ+5 విధానంలో అధునాతన భవనాన్ని నిర్మించనున్నారు. ఈ నూతన భవనానికి రేపు (గురువారం) ఉదయం 9.12 నిమిషాలకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి శంకుస్థాపన చేయనున్నారు. విజయవాడలో ఎన్టీఆర్ ట్రస్ట్ నూతన భవనం నిర్మించనున్నట్లు ఇటీవల నిర్వహించిన యుఫోరియా మ్యూజికల్ నైట్ కార్యక్రమంలో భువనేశ్వరి ప్రకటించారు. ఆమె ప్రకటించిన అనతికాలంలోనే భవన నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నారు. ట్రస్ట్ భవన్ అందుబాటులోకి వస్తే పేదలకు విద్య, వైద్య సాయానికి సంబంధించిన సేవా కార్యక్రమాలు ఇక్కడి నుంచే జరుగుతాయి. నూతనంగా నిర్మించే ఈ ట్రస్ట్ భవనంలో తలసేమియా కేర్ సెంటర్, బ్లడ్ బ్యాంక్ కూడా ఏర్పాటు కానున్నాయి. తలసేమియా రోగులకు అవసరమైన వైద్య సేవలను ట్రస్ట్ ద్వారా ఉచితంగా అందిస్తారు. తలసేమియా కేర్ సెంటర్ నుంచే వైద్య సేవలు, రక్తదానం, ఇతర సేవా కార్యక్రమాలను అందించేందుకు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ సన్నాహాలు చేస్తోంది.

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ సెక్యూరిటీని జగన్ కు కల్పిస్తున్నాం: నారా లోకేశ్

### జగన్ కు జడ్ ప్లస్ సెక్యూరిటీని కల్పిస్తున్నామన్న లోకేశ్
### వైసీపీకి ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదని వ్యాఖ్య
### ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదన్న లోకేశ్



**అమరావతి,:** వైసీపీ అధినేత జగన్ కు ఏపీ ప్రభుత్వం సరైన భద్రతను కల్పించడం లేదని ఆ పార్టీ నేతలు విమర్శలు గుప్పిస్తున్న సంగతి తెలిసిందే. కుట్రలో భాగంగానే జగన్ భద్రతను నిర్లక్ష్యం చేశారని ఆరోపిస్తూ, జగన్ కు కేంద్ర బలగాలతో భద్రతను కల్పించాలని కోరుతూ కేంద్ర హోం శాఖకు వైసీపీ నేతలు లేఖ కూడా రాశారు. ఇదే అంశంపై మంత్రి నారా లోకేశ్ తాజాగా అసెంబ్లీ సమావేశాల్లో స్పందించారు. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కంటే ఎక్కువ భద్రతను జగన్ కు కల్పిస్తున్నామని చెప్పారు. జగన్ కు జడ్ ప్లస్ కేటగిరీ సెక్యూరిటీని కల్పిస్తున్నామని తెలిపారు. వైసీపీ నేతలు అసత్య ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వం వ్యక్తిగత కక్షలకు వెళ్లడం లేదని లోకేశ్ అన్నారు. ఐదుగురు ఎమ్మెల్యేలను లాగేస్తే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా కూడా పోతుందని శాసనసభ సాక్షిగా గతంలో జగన్ అన్నారని గుర్తు చేశారు. సంఖ్యాబలం లేకపోతే ప్రతిపక్ష హోదా ఇవ్వడం కుదరదని చెప్పారు. ఎవరు ఎక్కడ ఉండాలో ప్రజలు నిర్ణయిస్తారని అన్నారు. చట్టసభల్లో అర్థవంతమైన చర్చలు జరిగితేనే ప్రజలకు మేలు జరుగుతుందని చెప్పారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగాన్ని డిస్టర్బ్ చేసి పోయారని విమర్శించారు. గతంలో తాము నిరసన తెలియజేసినప్పుడు బెంచీల వద్దే ఉండి ధర్నా చేశామని... పోడియం వద్దకు రాలేదని గుర్తు చేశారు. ప్రతిపక్ష హోదాకు ఎంత బలం ఉండాలో పార్లమెంట్ 121సీ నిబంధనలో స్పష్టంగా ఉందని అన్నారు.

## 'అమెరికాతో ఎలాంటి యుద్ధానికైనా మేం సిద్ధం'.. ట్రంప్‌కు ధీటుగా బదులిచ్చిన చైనా

మొదటి పేజీ తరువాయి

ట్రంప్ దిగుమతి సుంకం ప్రకటనపై అమెరికా మీడియా సంస్థ ది న్యూయార్క్ టైమ్స్ అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆయన మాట్లాడారు.'అమెరికా ఎలాంటి యుద్ధాన్ని కోరుకున్నా చైనా చివరి వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉంది. మరి అమెరికా ఎలాంటి యుద్ధాన్ని కోరుకుంటుంది. అది టారిఫ్, ట్రేడ్ వార్ ఇతర యుద్ధమైనా మేం చివరి వరకు పోరాడేందుకు సిద్ధంగా ఉన్నాం' అని వ్యాఖ్యానించారు. ఇదే అంశంపై అమెరికాలోని చైనా రాయభార కార్యాలయం అధికారిక ఎక్స్ వేదికగా ట్వీట్ చేసింది. ట్రంప్ చైనా ఉత్పత్తులపై అదనంగా 10 శాతం సుంకాలు విధించనున్నట్లు ప్రకటించారు. మంగళవారం నుంచి ఇది అమల్లోకి వస్తుందని చెప్పారు. ట్రంప్ నిర్ణయాన్ని ఖండిస్తూ పైవిధంగా వ్యాఖ్యానించింది.

అమెరికా పార్లమెంట్‌లో ట్రంప్

అమెరికన్ కాంగ్రెస్ (పార్లమెంట్) జాయింట్ సెషన్‌లో డొనాల్డ్ ట్రంప్ ప్రసంగించారు. ఈ సందర్భంగా ట్రంప్ మాట్లాడుతూ.. ప్రపంచంలోని పలు దేశాలు దశాబ్దాలుగా అమెరికాలోని సుంకాలు వ్యతిరేకంగా వ్యాపార కార్యకలాపాలు నిర్వహించాయి.



ఇది సరైన పద్ధతి కాదు

సగటున యురోపియన్ యూనియన్,చైనా,బ్రెజిల్, ఇండియా, మెక్సికో, కెనడాలు మనం విధించే దిగుమతి సుంకాలకంటే ఆ దేశాలు మన దేశ ఉత్పతులపై విధించే దిగుమతి సుంకాలు ఎన్నో రెట్లు ఎక్కువ. ఇది సరైన పద్ధతి కాదు. అమెరికా ఆటో మొబైల్ ఉత్పత్తులపై 100శాతం కంటే ఎక్కువ సుంకాల్ని విధిస్తోంది. చైనా కూడా అంతే మనం విధించే దిగుమతి సుంకాల కంటే రెండు రెట్లు ఎక్కువగా వసూలు చేస్తోంది. సౌత్ కొరియా నాలుగు రెట్లు వసూలు చేస్తున్నాయి.

మనం ఎంత చెల్లిస్తున్నామో.. వాళ్లకూడా అంతే చెల్లించాలి

మనతో సన్నిహితంగా ఉంటున్న వారితో పాటు మనల్ని వ్యతిరేకిస్తున్న దేశాలు కూడా మన ఉత్పత్తుల మీద పన్నులు విధిస్తున్నాయి. ఇది అన్యాయం కాదా. ఇప్పుడు మన వంతు వచ్చింది. వారు మన ఉత్పత్తులపై ఎంత ట్యాక్స్ వేస్తారో. మనం కూడా అంతే వారి ఉత్పత్తులపై అంతే ట్యాక్స్ వేస్తున్నాం. అందుకే తక్షణమే అమెరికాకు దిగుమతి అయ్యే ఇతర దేశాల ఉత్పత్తులపై దిగుమతి సుంకం (ప్రతిగా విధించే పన్నులు) విధిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఏ దేశం ఉత్పత్తులపై ఎంత దిగుమతి సుంకం విధిస్తున్నారో సంబంధిత వివరాల్ని వెల్లడించారు.

అమెరికా ఉత్పత్తులపై చైనా సుంకం

అమెరికా సుంకం విధించే దేశాల్లో చైనా ఉత్పతులున్నాయి. చైనా నుంచి అమెరికాకు దిగుమతి అయ్యే ప్రతి ఉత్పత్తి 10 శాతం నుంచి 20 శాతం దిగుమతి సుంకం తప్పని సరిగా చెల్లించాల్సి ఉంటుంది. ప్రతిగా చైనా సైతం అమెరికా ఉత్పతుత్తులపై దిగుమతి సుంకం విధిస్తున్నట్లు ప్రకటించింది. 10శాతం, 15శాతం దిగుమంది సుంకాన్ని విధిస్తున్నట్లు చైనా స్టేట్ కౌన్సిల్ టారిఫ్ కమిషన్ వెల్లడించింది.

## భూములు అమ్మితే కానీ ప్రభుత్వాన్ని నడపలేని స్థితి రేవంత్ సర్కార్‌ది : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

బ్యాంకులో తనఖా పెట్టిన భూములనే వేలం వేసి అమ్ముకోవడం ప్రభుత్వ దివాలాకోరు తనానికి నిదర్శనం అన్నారు. రంగారెడ్డి జిల్లా శేరిలింగపల్లి మండలం కంచ గచ్చిబౌలి పరిధిలో ఉన్న ఈ 400 ఎకరాల భూములను అమ్మడం లేదని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్, ఊసరవెల్లి కంటే వేగంగా మాట మార్చారని కేటీఆర్ మండిపడ్డారు. అసెంబ్లీని మోసం చేసిన రేవంత్ ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. హైడ్రా, మూసీ కూల్చివేతల వంటి తలాతోకలేని విధానాలతో రాష్ట్ర ఆదాయం తగ్గి ప్రభుత్వ భూములను అమ్ముకుంటే కాని ఆదాయం సమకూర్చుకోలేని స్థాయికి రేవంత్ సర్కార్ దిగజారిందన్నారు.

అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించాం..

తమ ప్రభుత్వ హయాంలో చేసిన అప్పులతో ఎన్నో సంక్షేమ పథకాలు, సాగునీటి ప్రాజెక్టులు నిర్మించి రైతులు, పేదలను ఆదుకున్నామని కేటీఆర్ చెప్పారు. 70 లక్షల రైతులకు రైతుబంధు కింద రూ.73 వేల కోట్లు, రూ.28 వేల కోట్ల రుణమాఫీ, రూ.6 వేల కోట్లతో రైతు బీమా, లక్ష 11 వేల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారాన్ని తమ ప్రభుత్వం అందించిందన్నారు. అలాగే,



వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి, సీతారామ సాగర్ వంటి సాగునీటి ప్రాజెక్టులు, 45 వేల చెరువుల పునరుద్ధరణ, 45 లక్షల మందికి ఆసరా పింఛన్లు, కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి, వెయ్యికి పైగా గురుకుల పాఠశాలలు, 30 మెడికల్ కాలేజీలను ప్రారంభించామన్నారు కేటీఆర్.

కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు..

బీఆర్ఎస్ ప్రభుత్వం అప్పులు చేస్తోందని గతంలో అడ్డగోలుగా మాట్లాడిన రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి అయిన మరుక్షణం నుంచి అప్పు చేయడాన్నే పరమావధిగా పెట్టుకున్నారని కేటీఆర్ విమర్శించారు. కేవలం 15 నెలల పాలనలోనే లక్షా 65 వేల కోట్ల పైచిలుకు అప్పు చేశారని ఆరోపించారు. రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఆ పైసలతో తెలంగాణ ప్రజలకు చేసిన ఒక్క మంచి పనినైనా చూపించాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. రుణమాఫీ, రైతుబంధు, రైతు బీమా వంటి పథకాలను ఎగ్గొట్టి, విద్యుత్ కోతలు విధించి, గురుకులాలను నిర్వీర్యం చేసి, కాళేశ్వరం, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టులను పడావు పెట్టి వ్యవసాయాన్ని సంక్షోభంలోకి నెట్టారని కేటీఆర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. అవగాహన రాహిత్యంతో శ్రీశైలం సొరంగాన్ని కుప్పకూల్చి 8 మంది ప్రాణాలు బలితీసుకున్న బాధ్యతలేని ప్రభుత్వం రేవంత్‌ది అని మండిపడ్డారు.

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు..

లక్షల కోట్ల అప్పు చేసినా కూడా తట్టెడు మట్టి తీసింది లేదు. ఒక్క పథకం అమలు చేసింది లేదన్నారు. గల్లీలో గాలిమాటలు మాట్లాడుతున్న రేవంత్ రెడ్డి, ఢిల్లీకి మాత్రం ధనం మూటలు మోయడాన్నే జీవిత లక్ష్యంగా పెట్టుకున్నారని ఎద్దేవా చేశారు. కేసీఆర్ పాలనలో దేశానికే రోల్ మోడల్‌గా నిలిచిన తెలంగాణ ప్రగతిని కేవలం 15 నెలల కాలంలోనే తిరోగమనం బాట పట్టించిన చేతకాని ముఖ్యమంత్రి రేవంత్ అని కేటీఆర్ మండిపడ్డారు. నాడు అప్పులు తప్పని అడ్డగోలు అభాండాలు వేసి.. నేడు అందినకాడికి అప్పులు చేస్తున్న కాంగ్రెస్ పార్టీ దగాకోరు నైజాన్ని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని కేటీఆర్ అన్నారు.

# బాబు ష్యూరిటీ.. మోసం గ్యారెంటీ

మొదటి పేజీ తరువాయి

అందుకే మీడియా ముందుకు వచ్చామని తెలిపారు. "చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండు బడ్జెట్‌లు ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు ప్రవేశపెట్టిన రెండు బడ్జెట్‌లలోనూ మోసం తప్ప ఏమీ లేదు. దత్తపుత్రుడితో కలిసి మేనిఫెస్టో విడుదల చేశారు. మేనిఫెస్టో హామీలపై అడిగితే వారి నుంచి సమాధానం రావడం లేదు. ఎన్నికలప్పుడు సూపర్ సిక్స్, సూపర్ సెవెన్ అంటూ ఊదరగొట్టారు. ప్రతి ఇంటికి బాండ్లు కూడా పంచారు. ఇప్పటివరకు చంద్రబాబు ఇచ్చింది మాత్రం బోడి సున్నా" అని జగన్ ఆరోపించారు. అలాగే 20 లక్షల ఉద్యోగాలు, రూ. 3 వేల నిరుద్యోగ భృతి అన్నారని, రెండు బడ్జెట్‌లలోనూ నిధులు కేటాయించలేదని విమర్శించారు. ఆత్మస్తుతి-పరనింద అన్నట్లుగా కూటమి వార్షిక బడ్జెట్ ప్రసంగం ఉందన్నారు. 4 లక్షల మందికి ఉపాధి కల్పించామని గవర్నర్ ప్రసంగంలో అబద్ధాలు చెప్పించారని మండిపడ్డారు. ఇక తమ ప్రభుత్వం ఏర్పడిన నాలుగు నెలల్లోనే 1.30 లక్షల ఉద్యోగాలు ఇచ్చామని, 2.66 లక్షల



మంది వాలంటీర్లను నియమించామని జగన్ తెలిపారు. అలాగే ఏపీసీఓఎస్ ద్వారా 96,000 మందికి ఉద్యోగాలు కల్పించామని, ఆర్టీసీ విలీనం ద్వారా 58,000 మంది ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామన్నారు. వైసీపీ ఐదేళ్ల పాలనలో మొత్తం 6.31 లక్షల మందికి ప్రత్యక్షంగా, పరోక్షంగా జాబ్స్ ఇచ్చామని మాజీ సీఎం

ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ: పవన్ పై జగన్ కామెంట్స్

అమరావతి,: ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన అధినేత పవన్ కల్యాణ్ పై వైసీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. తాడేపల్లిలోని వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా వైసీపీకి ప్రతిపక్ష హోదా రాదని, ఆయనకు వచ్చిన సీట్లకు జర్మనీలోనే ప్రతిపక్ష హోదా వస్తుందన్న పవన్ కామెంట్స్‌ను మీడియా ప్రతినిధులు ప్రస్తావించారు. దీనిపై స్పందించిన జగన్... "ఆ మనిషి కార్పొరేటర్‌కు ఎక్కువ... ఎమ్మెల్యేకు తక్కువ. ఆయన జీవితంలో ఒక్కసారి ఎమ్మెల్యేగా గెలిచారు" అంటూ ఎద్దేవా చేశారు. ఇక వైసీపీ హయాంలో చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చామని జగన్ తెలిపారు. తమ పార్టీ నేతలు 10 మంది టీడీపీ ఎమ్మెల్యేలను లాగేద్దాం అన్నారని, అయితే అందుకు తాను వ్యతిరేకించి చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా ఇచ్చానని ఆయన తెలిపారు. ఇంతమంది సభ్యులుంటేనే ప్రతిపక్ష హోదా అనేది ఎక్కడా లేదని జగన్ పేర్కొన్నారు.

## డీలిమిటేషన్‌తో దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం.. దీన్ని ఏమాత్రం అంగీకరించం : విజయ్

మొదటి పేజీ తరువాయి

**న్యూఢిల్లీ,:**దక్షిణాదిరాష్ట్రాల్లో డీలిమిటేషన్ సెగ రాజుకుంటున్నది. వచ్చే పార్లమెంట్?ఎన్నికల నాటికి లోక్‌సభ నియోజకవర్గాల పునర్విభజన చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. జనాభా ప్రాతిపదికన లోక్‌సభ నియోజకవర్గాలను పునర్విభజించాలని కేంద్రం భావిస్తోంది. కేంద్రం అనుసరించబోతున్న ఈ విధానంపై దక్షిణాది రాష్ట్రాల్లో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది. అదే జరిగితే దక్షిణాది రాష్ట్రాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని, ఉత్తరాది రాష్ట్రాలు మాత్రం భారీగా లాభపడతాయని ఐదు రాష్ట్రాల సీఎంలు, రాజకీయ పార్టీల నేతలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో డీలిమిటేషన్ అంశంపై ప్రముఖ నటుడు, తమిళగ వెట్రి కళగం అధినేత విజయ్ తాజాగా స్పందించారు. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ తాజా జనాభా లెక్కల ఆధారంగా ఉంటే పార్లమెంటులో దక్షిణాది రాష్ట్రాల ప్రాతినిధ్యం గణనీయంగా తగ్గే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. దీన్ని ఏమాత్రం అంగీకరించబోమని స్పష్టం చేశారు. గత 50 ఏళ్లుగా తమిళనాడుతో సహా ఇతర దక్షిణాది రాష్ట్రాలు జనాభా పెరుగుదలను నియంత్రించినట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత జనాభా లెక్కల



ఆధారంగా నియోజవర్గాలు విభజించడం సరికాదని వ్యాఖ్యానించారు. నియోజకవర్గాల పునర్విభజనపై కేంద్రం ఆయా రాష్ట్రాలపై స్పష్టమైన వివరణ ఇవ్వాలని విజయ్ డిమాండ్ చేశారు. డీలిమిటేషన్ ద్వారా దక్షిణాది రాష్ట్రాల్లోని నియోజకవర్గాల సంఖ్య తగ్గినా.. ఉత్తరప్రదేశ్, బిహార్ వంటి ఉత్తరాది రాష్ట్రాల్లో ఆ సంఖ్య పెరిగినా సహించేది లేదని తేల్చి చెప్పారు. అలాంటి పరిస్థితిని తమ పార్టీ గట్టిగా వ్యతిరేకిస్తుందని.. అన్ని పార్టీలతో కలిసి దీనిపై పోరాడతామని విజయ్ స్పష్టం చేశారు.

జనాభా ఆధారంగా డీలిమిటేషన్ వద్దు..

కేవలం జనాభా ఆధారంగా దక్షిణాది రాష్ట్రాల పార్లమెంట్ సీట్లను నిర్ణయించరాదు అని కేంద్రాన్ని తమిళనాడు సీఎం ఎంకే స్టాలిన్ ఇటీవలే కోరారు. ఒకవేళ అలాంటి ప్రయత్నం ఏదైనా జరిగితే, దాన్ని ప్రతిఘటిస్తామని హెచ్చరించారు. పార్లమెంటరీ నియోజకవర్గాల డీలిమిటేషన్ ప్రక్రియ ద్వారా తమ రాష్ట్రానికి ఎటువంటి అన్యాయం జరిగినా సహించేది లేదన్నారు. మా డిమాండ్ చాలా స్పష్టంగా ఉందని, కేవలం జనాభా ఆధారంగా పార్లమెంట్ నియోజకవర్గాల పునర్విభజన జరగవద్దు అని, జనాభా నియంత్రణకు దక్షిణాది రాష్ట్రాలు తీవ్ర చర్యలు తీసుకున్నాయని గుర్తు చేశారు. ఇప్పుడు డీలిమిటేషన్ ద్వారా ఆ రాష్ట్రాలను శిక్షించవద్దు అని కేంద్రానికి స్టాలిన్ విజ్ఞప్తి చేశారు. ఎక్కువ మంది ఎంపీలు కావాలంటే ఎక్కువ జనాభా ఉండడమే ప్రధాన అర్హతగా కనిపిస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. జనాభా నియంత్రణపై తమిళనాడు దృష్టి పెట్టి విజయం సాధించిందని, ఇప్పుడు రాష్ట్రానికి ఈ దుస్థితి రావడానికి అదే కారణమని సీఎం స్టాలిన్ పేర్కొన్నారు. అందుకే పెళ్లి చేసుకుని వెంటనే పిల్లల్ని కనాలని తమిళ ప్రజలకు స్టాలిన్ పిలుపునిచ్చారు. నియోజకవర్గాల పునర్విభజన సమస్య తమిళనాడు హక్కులు, ప్రయోజనాల పరిరక్షణకు సంబంధించిందని, దీన్ని కేవలం రాజకీయ సమస్యగా మాత్రమే పరిగణించలేమని స్టాలిన్ అభిప్రాయపడ్డారు.

## సీఎం చంద్రబాబును కలిసి ఆశీస్సులు అందుకున్న ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ విజేత శ్రీనివాసులు నాయుడు



మొదటి పేజీ తరువాయి

తన విజయానికి అన్ని విధాలా సహకారం అందించారంటూ ముఖ్యమంత్రికి, కూటమి నేతలకు ధన్యవాదాలు తెలిపారు. ఉత్తరాంధ్ర టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి గెలిచినందుకు శ్రీనివాసులు నాయుడిని సీఎం చంద్రబాబు అభినందించారు. ఆయనకు శాలువా కప్పి సన్మానించార. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ... టీచర్ల సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారిని అన్ని వేళలా గౌరవిస్తామని చెప్పారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ విశేషంగా కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వ విధానాల రూపకల్పన విషయంలో ఉపాధ్యాయ సంఘాల అభిప్రాయాలు తీసుకున్నాకే నిర్ణయాలు ప్రకటిస్తున్నామని చంద్రబాబు వివరించారు.

## ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా?

**అమరావతి,:** పోలవరం ప్రాజెక్టును నిర్వీర్యం చేసే కుట్రలో చంద్రబాబు భాగస్వామి అయితే... కర్త, కర్మ, క్రియ జగనే అని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ధ్వజమెత్తారు. పోలవరం ప్రాజెక్టుపై మాట్లాడే నైతిక అర్హత వైసీపీకి లేదని స్పష్టం చేశారు. ఐదేళ్లు అధికారం ఇస్తే గాడిదలు కాశారా? ప్రాజెక్టు ఎత్తు 45.72 మీటర్ల నుంచి 41.15 మీటర్లకు కుదించే ప్రతిపాదనకు ఒప్పుకున్నది మీరు కాదా? అని నిలదీశారు. నాడు ప్రధానమంత్రికి రాసిన లేఖల్లోనూ 41.15 మీటర్లకు నిధులు విడుదల చేయాలని కోరింది మీరు కాదా? అని ప్రశ్నించారు. మరోవైపు, పోలవరం ప్రాజెక్టు ఎత్తు తగ్గింపుపై కూటమి ప్రభుత్వం అసెంబ్లీ వేదికగా పచ్చి అబద్ధాలు చెబుతూ, మసి పూసి మారేడు కాయ చేసే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు. 41.15 మీటర్ల ఎత్తు... రూ.30,436 కోట్ల బడ్జెట్ అంచనాలకు కేంద్రం ఆమోద ముద్ర వేస్తే.... 45.72 మీటర్ల ఎత్తుతో ప్రాజెక్టు కడతామని అసెంబ్లీ వేదికగా కూటమి ప్రభుత్వం చెబుతున్నవి అవాస్తవాలు కాదా? అని షర్మిల ప్రశ్నించారు. ఎత్తు తగ్గింపు విషయం అవాస్తవం అయితే దానిపై కేంద్రంతో ప్రకటన చేయించాలని డిమాండ్ చేశారు.

## 8న ప్రకాశంలో రాష్ట్ర స్థాయి మహిళా దినోత్సవ కార్యక్రమం



**అమరావతి,:** ఈ నెల 8వ తేదీన ప్రకాశం జిల్లా మార్కాపురంలో నిర్వహించనున్న రాష్ట్ర స్థాయి అంతర్జాతీయమహిళా దినోత్సవాన్ని సమన్వయంతో నిర్వహించి విజయవంతం చేయాలని మంత్రులు ఎస్.సవిత, వంగలపూడి అనిత, గుమ్మడి సంధ్యారాణి అధికారులను ఆదేశించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరు కాబోతున్న నేపథ్యంలో క్రమశిక్షణతో పకడ్బందీగా మహిళా దినోత్సవం నిర్వహించాలని స్పష్టం చేశారు. వెలగపూడిలో రాష్ట్ర సచివాలయంలో పది శాఖలకు చెందిన అధికారులతో మంత్రులు మంగళవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. స్త్రీ, శిశు, గిరిజన, బీసీ, చేనేత, హోం తదితర శాఖలకు చెందిన డైరెక్టర్లు, ఇతర అధికారులు ఈ సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవిత మాట్లాడుతూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా లక్ష మందికి పైకి మహిళలకు టైలరింగ్‌లో శిక్షణను ఇచ్చి, కుట్టుమిషన్లు అందజేయాలని నిర్ణయించామన్నారు. ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. మహిళల ఆర్థిక అభ్యున్నతికి ఈవెంట్ మేనేజ్‌మెంట్ యూనిట్లు ఏర్పాటు చేయబోతున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమాన్ని కూడా సీఎం చేతుల మీదుగా ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఇందుకు సంబంధించిన స్టాళ్ల ప్రాంగణంలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. చేనేత వస్త్రాలు, హస్తకళలకు సంబంధించిన స్టాళ్లు కూడా ఏర్పాటు చేయబోతున్నామన్నారు. రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ, ప్రభుత్వ పథకాలకు అర్హులైన వారిని ఎంపిక చేయాలని, వారికి సీఎం చేతుల మీదుగా యూనిట్ల మంజూరుకు సంబంధించిన చెక్కులు, మంజూరు పత్రాలు పంపిణీ చేయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా నిర్వహించేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. అన్ని శాఖలకు సంబంధించి 15 స్టాళ్లు మాత్రమే ఏర్పాటు చేయాలని మంత్రి అనిత స్పష్టం చేశారు. మహిళా రక్షణకు శక్తి యాప్ రూపొందించామని, ఈ యాప్ ను మహిళా దినోత్సవం రోజున సీఎం చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. రాష్ట్ర స్థాయి కార్యక్రమంతో సమాంతరంగా జిల్లాలలోనూ మహిళా దినోత్సవాలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి తెలిపారు. ఈ విషయమై జిల్లా స్థాయి అధికారులకు తక్షణమే సమాచారం అందించాలని ఆదేశించారు.

## తెలసాంబయ్య ఆవేదన లో అండగా నిలిచిన ఆటో యూనియన్ డ్రైవర్స్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రమణక్కపేట గ్రామంలో నీరు పేద కుటుంబంకు చెందిన తెల సాంబయ్య ఆటో డ్రైవర్ తల్లి తెలరమణ (45) ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాగా వారి కుటుంబ సభ్యులను తోటి ఆటో డ్రైవర్లు పరామర్శించి మార్చి 6 వ తారీకు జరిగే దశ దిన కర్మలకు రాజుపేట శ్రీ చైతన్య ఆటో యూనియన్ తరుపున సహృదయంతో రూ 5600/- అందజేశారు.ఈ కార్యక్రమంలో రాజుపేట శ్రీ చైతన్య ఆటో యూనియన్ డ్రైవర్స్ పాల్గొన్నారు.

## దశదిన కర్మలకు హాజరైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్): మంగపేట మండలం బుచ్చంపేట గ్రామానికి బొడ్డు సమ్మయ్య ఇటీవలే మృతి చెందగా వారి స్వగృహంలో జరిగిన దశదినకర్మలకు హాజరై చిత్రపటానికి పూలువేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చిన మండలపార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం,మండల నాయకులు చిట్టీమల్ల సమ్మయ్య,చల్లగురుగుల తిరుపతి, బుచ్చంపేట గ్రామ కమిటీ అధ్యక్షులు బూర్గుల వెంకటమల్లు,పార్టీ నాయకులు యంపెల్లి చందర్ రావు ,వెంకన్నా, మండల సోషల్ మీడియా ఇంచార్జ్ గుడివాడ శ్రీహరి , తదితరులు పాలుగోన్నారు,

## రాజు పేట ఎస్సీ కాలనీలో బతుకమ్మ కనుమరుగైయ్యే ప్రమాదంలో ఉంది ఎస్సీ కాలనీ వాసి జై భీమ్ రామ్మోహన్



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):మంగపేట మండలం రాజుపేట గ్రామంలో ఎస్సీ కాలనీలో కాలనీవాసులందరూ కలిసి గత30 సంవత్సరాల క్రితమే కొంత స్థలాన్ని దేవుడి పేరు మీద కేటాయించుకొని.. అక్కడే అన్ని పండగలు జరుపుకునేవారు.. ముఖ్యంగా బతుకమ్మ వేడుకని అద్భుతంగా అందరూ కలిసి అదే స్థలంలో గత 15 సంవత్సరాల నుండి జరుపుకునేవారు కానీ ఈరోజు ఆ బతుకమ్మ ఈ ఎస్సీ కాలనీలో కనుమరుగయ్యే పరిస్థితి వచ్చింది.. దేవుడి పేరు మీద ఉన్న స్థలం కాబట్టి ఆ స్థలంలో గుడి నిర్మించాలని కాంగ్రెస్ నేతలు నిర్ణయం తీసుకున్నారు, ఎస్సీ కాలనీ ప్రజల, ఎస్సీ కాలనీలో ఉన్న మహిళల అంగీకారాలు వాళ్ల స్పందన తెలుసుకోకుండా ఈ నిర్ణయాన్ని తీసుకోవడం సరైనది కాదు..చేసేది మంచి పని అయ్యినా అందరి అభిప్రాయాలు తెలుసుకునే కనీస బాధ్యత ఉండాలి కదా..ఆ స్థలంలో గుడి వస్తుంది మంచిదే..కానీ బతుకమ్మ ఆడే స్థలం లేదని మహిళలు లోలోపలే బాధపడుతున్నారు .. ఎస్సీ కాలనీ వాసులకు ఇదే స్థానిక కాంగ్రెస్ నేతలు బతుకమ్మ ఆడడానికి ఒక అనుకూలమైన, విశాలమైన స్థలాలను కేటాయించాలి..లేనిచో కాలనీ బతుకమ్మ పండుగ కనుమరుగైయ్యే ప్రమాదం ఉంది.. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలు ముందు తరాలు వారసత్వ సంపద ఇవ్వలేని పరిస్థితిలో కాలనీ వాసులు ఉంటారు.. కావున గుడి నిర్మాణానికి మేము ఏమాత్రం వ్యతిరేకంగా కాదు గుడి నిర్మాణానికి మేము మద్దతు ఇస్తున్నాం కానీ బతుకమ్మ ఆడడానికి స్థిరమైన స్థలాన్ని స్థానిక కాంగ్రెస్ నేతలు కేటాయించకపోతే .. అప్పుడు తీవ్ర పరిణామాలు స్థానికుల నుండి ఎదుర్కోవాల్సి వస్తుందని మార్చిపోవద్దు..అని ఎస్సీ కాలనీ వాసి జై భీమ్ రామ్మోహన్ అన్నారు.

## గురుకులాల్లో ప్రవేశాల నోటిఫికేషన్ విడుదల




బీర్కూర్, మండలం రిపోర్టర్ (శుభోదయం న్యూస్): రాష్ట్రం లో బీసీ గురుకులాల్లో ప్రవేశాలకు నోటిఫికేషన్ విడుదలైంది అని బీర్కూర్ మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శివకుమార్ ఒక ప్రకటనలో తెలిపారు.మహాత్మా జ్యోతిబాపూలే తెలంగాణ బీసీ గురుకుల పాఠశాలలో 6.7.8.9 తరగతి లో 2025-26 విద్య సంవత్సరానికి మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం బుధవారం అధికారులు నోటిఫికేషన్ విడుదల చేశారని తెలిపారు. మార్చ్ 6 నుంచి 31 వరకు దరఖాస్తులు తీసుకోవాలని ఏప్రిల్ 20 న పరీక్షలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగపరుచుకోవాలని తెలిపారు.

## కనీస వేతనం 26 వేలు ఇవ్వాలి. వేల్పుల కుమారస్వామి, సీఐటీయూ జిల్లా అధ్యక్షులు.



గోదావరిఖని టౌన్ రిపోర్టర్ - సురేష్, (శుభోదయం న్యూస్)73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్ జీ.ఓ.లు విడుదల చేయాలని, కనీస వేతనం 26వేలు ఇవ్వాలని, ఇతర సమస్యలు పరిష్కరించాలని ఈరోజు సిఐటియు ఆధ్వర్యంలో ఆర్జి -1 లోని సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సెక్షన్లు,ఆర్.ఎఫ్.సి.ఎల్.,భవన నిర్మాణ కార్మికులు, ప్రైవేట్ రోడ్ ట్రాన్స్ పోర్ట్ కార్మికుల్లో సంతకాలు సేకరణ చేసి కరపత్రాలు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. ఈసందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు వేల్పుల కుమారస్వామి మాట్లాడుతూ గత బిఆరెస్ ప్రభుత్వం కనీస వేతనాల జీ.ఓ.లు సవరించకుండా కార్మికులకు తీవ్ర నష్టం చేసిందని అన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కాంట్రాక్టు కార్మికులకు నెల రోజుల్లో కనీస వేతనాలు పెంచుతామని, హైపవర్ వేతనాలు ఇప్పిస్తామని ఉప ముఖ్యమంత్రి గారు వంద రోజుల్లో వేతనాలు పెంచుతామని, సమస్యలు పరిష్కరిస్తామని హామీలు ఇచ్చారు. కానీ అధికారంలోకి వచ్చి సంవత్సరం గడిచిపోయింది అయినప్పటికీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాలేదు,వేతనాలు పెరగలేదని అన్నారు.కనీస వేతనాల జీ.ఓ. సవరించలేదని అన్నారు.ఒకవైపు నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోయాయని జీతాలు మాత్రం పెరగలేదని అన్నారు. ఉచిత బస్సు పథకం వల్ల ట్రాన్స్ పోర్ట్ కార్మికులకు తీవ్ర నష్టం జరిగిందని అన్నారు. వారిని ఆదుకోవడానికి ప్రభుత్వం ఆలోచించడం లేదని అన్నారు. వారికి సంక్షేమ బోర్డ్ ఏర్పాటు చేసి పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేసారు. అదే విధంగా భవన నిర్మాణ



కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ సమస్యలు పరిష్కరించాలని,జిల్లాలో కార్మిక శాఖ అధికారిని నియమించాలని డిమాండ్ చేశారు.ఆర్.ఎఫ్.సి.ఎల్.కాంట్రాక్టు కార్మికుల కు కనీస వేతనాలతో పాటు కనీస సౌకర్యాలు లేవని అదేవిధంగా కార్మికులపై అధికారులు కక్ష సాధింపు చర్యలకు పాల్పదుతున్నరని అన్నారు. అందుకే ఈ సమస్యల పరిష్కారం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మార్చి 6న అన్నీ జిల్లా కలెక్టరేట్ల ముందు ధర్నాలు చేయాలని పిలుపునివ్వడం జరిగింది అందులో భాగంగా రేపు పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్ వద్ద జరుగు ధర్నా లో అన్ని రంగాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కార్మికులకు పిలుపివ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో ఉపేందర్,శివకుమార్,హేమలత,సంగీత,కల్యాణి,ఒదమ్మ,పద్మ,స్వరూప,అనిత,జ్యోతి,స్వప్న,లోకేష్,కవిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రముఖ కంపెనీల పేరుతో నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న ముఠా అరెస్టు




తెలంగాణ స్టేట్ బ్యూరో, ( కడిదల రామారావు) శుభోదయం న్యూస్: వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో అన్నదాతలను మోసం చేస్తూ పెద్ద మొత్తంలో నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్న ఐదుగురు సభ్యుల ముఠాను టాస్క్ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా కలిసి అరెస్టు చేసారు. వీరి నుండి సుమారు 34 లక్షల రూపాయల విలువగల వివిధ కంపెనీల పేర్ల కలిగి వున్న నకిలీ పురుగు మందులతో పాటు, రెండు కార్లు, ఐదు సెల్ఫోన్లు, నకిలీ పురుగు మందు లేబుల్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారుపోలీసులు అరెస్టు చేసిన వారి వివరాలు: 1. పిల్ల నాగవెంకట రంగారావు (41),కుషాయిగూడ,హైదరాబాద్, 2. ముద్దంగుల ఆదిత్య (32), లక్ష్మీకాపూల్, హైదరాబాద్, 3. కాట్రగౌడ భాస్కర్ రెడ్డి(34), కురుగోడు, బళ్లారి జిల్లా, కర్ణాటక రాష్ట్రం. పిట్ల నవీన్ (30), హైదారాబాద్, దూదిమెట్ల శ్రీధర్ (30), ఇందిరమ్మ కాలనీ, మిర్యాలగూడ చెందినవారిగా పోలీసులు గుర్తించారుఈ అరెస్టు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ రెండు రోజుల క్రితం టాస్క్ ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా వరంగల్ గోపాలస్వామి గుడి ప్రాంతంలో వాహన తనీఖీలు నిర్వహిస్తుండగా పోలీసులు అనుమానస్పదంగా ఒక కారు తనీఖీ చేయగా అకారులో పురుగు మందల డబ్బాలను గుర్తించి పోలీసులు కారులో వున్న నిందితుల్లో ఒకడైనకాట్రగౌడ భాస్కర్ రెడ్డి అదుపులోకి తీసుకొని విచారించగా నిందితుడు నకిలీ పురుగు మందులను విక్రయిస్తున్నట్లు పోలీసుల ఎదుట అంగీకరించడంతో మట్టెవాడ పోలీసులు కేసు నమోదు చేసుకొని తదుపరి విచారణ నిమిత్తంగా నిన్నటి రోజున నిందితుడు కాట్రగౌడ భాస్కర్ రెడ్డి ఇచ్చిన సమాచారం మేరకు టాస్క్ఫోర్స్ మరియు మట్టెవాడ పోలీసులు సంయుక్తంగా హైదరాబాద్లోని చర్లపల్లి ప్రాంతంలోని నిందితుల గోడౌన్ దాడి చేసి మిగితా నలుగురు నిందితులతో పాటు బెయర్, టాటా, కోర్టెవాతో మరో నాలుగు కంపెనీల పేర్లతో నకిలీ పురుగు మందులు, గడ్డి మందులను స్వాధీనం చేసుకోని నిందితులను విచారించగా పురుగు మందులకు అవసరమైన ముడి సరుకులను కోనుగోలు చేసిన వాటి ద్వారా డిమాండ్ వున్న కంపెనీ పేర్లతో నకిలీ పురుగు ఇగడ్డి మందులను తయారీ చేసి రైతులను మోసం చేసున్నట్లుగా నిందితులను అంగీకరించడంతో పోలీసులు అరెస్టు చేసి నకిలీ పురుగు,గడ్డి మందులు, లెబుల్ను స్వాధీనం చేసుకున్నారుఈ నిందితులను పట్టుకొవడం ప్రతిభ కనబరిచిన సెంట్రల్ జోన్ డిసిపి షేక్ సలీమా టాస్క్ఫోర్స్ వరంగల్ ఏసిపిలు మధుసూధన్, నందిరాంనాయక్, టాస్క్ఫోర్స్, మట్టెవాడ ఇన్స్పెక్టర్లు సార్ల రాజు, గోపి, ఎస్.ఐలు భానుప్రకాశ్, లచ్చయ్య, సాంబయ్య, ఏఏఓ సల్మాన్ పాషా, కానిస్టేబుళ్ళు సురేష్, సాంబరాజు, సురేందర్, రమేష్ లను ను పోలీస్ కమిషనర్ అభినందించారు.

## నుగూరు వెంకటాపురంలో జరగబోయే రైతు జిల్లా సదస్సును జయప్రదం చేయండి



తెలంగాణ స్టేట్ బ్యూరో) కే రామారావు ) శుభోదయం న్యూస్: జిల్లాలోని రైతుల సమస్యలపై చర్చించుకోవడం కోసం ఏర్పాటు చేసిన రైతు సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు అధ్యక్షుడు బండారి నరసింహులు విస్తృతంగా ప్రచారం నిర్వహిస్తూ మిర్చి కల్లాలను సందర్శిస్తూ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎకరాకు 30 నుండి 50 వేల రూపాయలు కౌలుకు తీసుకొని మిర్చి వ్యవసాయం చేస్తే రకరకాల అంతుచిక్కనీ వైరస్ లు వచ్చి ప్రభుత్వం ఏమో పురుగు మందులు,ఎరువుల ధరలు అదుపు చేయలేక కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ రైతులేమో ప్రైవేట్ వడ్డీలు తెచ్చి పంట పండిస్తే 10 నుండి 15 క్వింటాల దిగుబడి వస్తే తీరా మార్కెట్ కు వెళ్లి అమ్మితే పదివేల నుండి చివరికి 13 వేలు క్వింటాకు కనీస మద్దతు ధర రాకపోతే రైతులు ఏమైపోవాలని ప్రభుత్వాన్ని దుయ్య బట్టారు కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసు ప్రకారం మద్దతు ధర నిర్ణయించి చట్టం చేయమని ప్రతిపక్షాలు కోరినప్పటికీ పెడచెవిన పెట్టి పెట్టుబడుదారుల అనుకూల చట్టాలు చేస్తూ రైతులను పట్టించుకునే పరిస్థితి లేదని ఆవేదన వ్యక్తం చేశారు.మిర్చి క్వింటాకు రూపాయలు ధర 25 వేలు నిర్ణయించాలని, ఏటూరునాగారం కేంద్రంగా కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలనె అనేక డిమాండ్లతో రేపు అనగా (ఈరోజు (నుగూరు) వెంకటాపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన జిల్లాస్థాయి సదస్సుకు రైతులు పెద్ద సంఖ్యలో కదిలి వచ్చి సదస్సును జయప్రదం చేయాలని ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు పోతినేని సుదర్శన్ హాజరవుతున్నారు కావున పెద్ద సంఖ్యలో రైతులు హాజరై అనేక విషయాలు చర్చించుకొని సమస్యల సాధనకు కృషి చేద్దామని ఆయన రైతులకు పిలుపునిచ్చారు మిర్చి కళల సందర్శనలో పాల్గొన్న రైతు నాయకులు బండారి రమేష్, పల్నాటి పోషాలు,ఎలి శ్రీనివాస్,ఆకుల లో.నరసింహయ్య,గుండపు లచ్చం పల్నాటి మహేష్, ఆకునూరి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో కీలక పరిణామం



తెలంగాణ స్టేట్ బ్యూరో( కే రామారావు శుభోదయం న్యూస్: పార్టీలో నేతలను మూడు కేటగిరీలుగా విభజించిన ఇన్ ఛార్జ్ మీనాక్షి నటరాజన్.. మొదటి నుంచి కాంగ్రెస్ లోనే ఉన్నవాళ్లు ఒక గ్రూప్.. ఎన్నికలకు ముందు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారు రెండో గ్రూప్ అధికారంలోకి వచ్చాక పార్టీలో మూడో గ్రూపుగా పార్టీ పదవులు నామినేటెడ్ పదవుల భర్తీలో కేటగిరీల వారీగా ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగింది.

## ఎస్టీ క్రీడా పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ

శుభోధయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి -05: ఎస్టీ క్రీడా పాఠశాలలో 5వ తరగతి ప్రవేశాలకు ఆసక్తి కలిగిన గిరిజన విద్యార్థిని విద్యార్థులు దరఖాస్తులు సమర్పించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి డి.జనార్ధన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాటర్ స్పోర్ట్స్ అకాడమీ బోయినపల్లి, మోడల్ స్పోర్ట్స్ పాఠశాల జాతర్ల, కిన్నెరసాని బాలుర పాఠశాల, ఉట్నూరు బాలుర పాఠశాల, కొత్తగూడెం బాలుర పాఠశాల, ఆసిఫాబాద్ బాలికల పాఠశాల, కాచినపల్లి బాలికల పాఠశాలల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశాల కొరకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని తెలిపారు. విద్యార్థులకు ఆగస్టు 31- 2025 నాటికి 9 నుంచి 11 సంవత్సరాల లోపు వయసు ఉండాలని, ఎంపిక జిల్లా స్థాయి కమిటీ ద్వారా దేహ దారుడ్య పరీక్షలనంతరం ఎంపిక చేయబడుతుందని అన్నారు. ఆసక్తి , అర్హత గల గిరిజన బాలబాలికలు తమ దరఖాస్తులను జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కరీంనగర్ కార్యాలయంలో పని వేళలో సమర్పించాలని, ఇతర వివరాలకు 8686451313 నెంబర్ నందు సంప్రదించాలని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన ఝాన్సీ రెడ్డి,



పాలకుర్తి నియోజకవర్గం తెలంగాణ స్టేట్ బ్యూరో ( కె రామారావు ) శుభోదయం న్యూస్: మండలంలోని రాఘవపురం గ్రామానికి చెందిన పూజారి కోటి పడాల కుమార్ నాసం రాజయ్య, హట్టియ తండాకు చెందిన కొనసోత్ బిచ్చ ఇటీవలే గాయపడటంతో బుధవారం ఝాన్సీ రెడ్డి ఆయా గ్రామాలను సందర్శించి బాధ్యత కుటుంబాలను పరామర్శించారు. లక్ష్మీనారాయణ పురం గ్రామానికి చెందిన చిలువేరు మహేందర్, అయ్యంగారిపల్లి శివారు బాబు నగర్ తండాకు చెందిన నూనావత్ సంధ్య, ముత్తారం గ్రామానికి చెందిన గ్యార యాకయ్య, వాల్మీడీ గ్రామానికి చెందిన దండంపల్లి నర్సయ్య, పాలకుర్తి గ్రామానికి చెందిన గాయాల సోమయ్య అనారోగ్యాలతో బాధపడుతూ ఇటీవలే మృతి చెందడంతో పాలకుర్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి హనుమండ్ల ఝాన్సీ రెడ్డి బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కార్యకర్తల కుటుంబాలను అండగా ఉంటూ ఆదుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాపాక సత్యనారాయణ, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి గౌడ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు ఘోర మహేందర్ రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర నాయకులు గుగ్గిళ్ళ ఆదినారాయణ, జిల్లా పరిషత్తు మాజీ కోఆప్షన్స్ సభ్యులు ఎండి మదర్, ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గాదపాక భాస్కర్, మాజీ సర్పంచ్ వీరమనేని యాకాంతరావు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాస్, పాలకుర్తి పట్టణ అధ్యక్షుడు కమ్మగాని నాగన్న గౌడ్, మాజీ జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, వల్మిడి, ముత్తారం, లక్ష్మీనారాయణ పురం గ్రామ పార్టీ అధ్యక్షులు నీరటి చంద్రయ్య, బొమ్మగాని భాస్కర్ గౌడ్, కొమురయ్య, నాయకులు బండిపెల్లి మనమ్మ, ధారావత్ రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంటర్ మొదటి రోజు పరీక్ష ప్రశాంతం.. ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు /ఉర్దూ/హిందీ పరీక్షకు (96%) మంది విద్యార్థులు హాజరు

శుభోదయం న్యూస్/ పెద్దపెల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి , మార్చి-05: జిల్లాలో ఇంటర్ మొదటి సంవత్సరం పరీక్షలు మొదటి రోజు బుధవారం ప్రశాంతంగా జరిగాయని ఇంటర్మీడియట్ జిల్లా అధికారి కల్పన తెలిపారు.మొదటి రోజు ఇంటర్ మొదటి సంవత్సరం తెలుగు, హిందీ, ఉర్దూ భాష పరీక్షలు జరిగాయని, ఈ పరీక్షకు (5341) మంది హాజరు కావాల్సి ఉండగా, (5154)మంది హాజరు కాగా,(187) మంది విద్యార్థులు గైర్హాజరు అయ్యారని, తొలి రోజు 96 శాతం హాజరు నమోదు కావడం జరిగిందని, మొదటి రోజు పరీక్ష ప్రశాంతంగా జరిగిందని ఇంటర్మీడియేట్ జిల్లా అధికారి కల్పన ఈ ప్రకటనలో తెలిపారు.

## రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించినా కాంగ్రెస్ పార్టీ

కాంగ్రెస్ పార్టీ నాయకులు

కందుల సతీష్, చిట్టబోయిన రాజ్ కుమార్ యాదవ్



రామగుండం మండలం రిపోర్టర్- తిరుపతి(శుభోదయం న్యూస్) గత ప్రభుత్వంలో బూడిద కమిషన్లు వస్తే నోరు విప్పని కౌశిక హరి ఈరోజు పేద ప్రజల కోసం ఫ్రీ బూడిద చేస్తే ఇంత బాధనా, పేద ప్రజల పైన ఉన్న చిత్తశుద్ధి నీకు ఇదేనా కాంగ్రెస్ పార్టీ నాయకులు, పెద్దపల్లి జిల్లా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ పై లేనిపోని ఆరోపణలు చేస్తే ఊరుకునేది లేదని కాంగ్రెస్ పార్టీ నాయకులు కందుల సతీష్, చిట్టబోయిన రాజ్ కుమార్ యాదవ్ అన్నారు.ఈ మేరకు రామగుండం కార్పొరేషన్ ఎల్కల పల్లి గేటు సమీపంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ పారిశ్రామిక ప్రాంతంలో కోట్లాది రూపాయలతో అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఎమ్మెల్యే పై ఆరోపణలు చేస్తున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశిక హరి మాట్లాడే నైతిక విలువ లేవన్నారు. ఏనాడు తన ప్రాంతానికి రాని బీఆర్ఎస్ నాయకులు ఇష్టానుసారంగామాట్లాడితే ఊరుకోమన్నారు.ఇప్పటికే మా ప్రాంతానికి కోట్లాది రూపాయలతో కనీస సౌకర్యాలు కల్పిస్తున్నారని గుర్తు చేశారు.అంతేకాకుండా రామగుండం ఎన్టీపీసీ విద్యుత్తు పరిశ్రమ నుంచి సి.ఎస్.ఆర్ నిధులు కేటాయించారని అన్నారు. ఈ ప్రెస్ మీట్ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులున్నారు.

## అంతర్జాతీయ స్థాయి ఒలంపీయాడ్ లో సత్తాచాటిన విజయరత్న విద్యార్థులు




మేడిపల్లి, మార్చి05 శుభోదయం రిపోర్టర్ బైరెడ్డి సందీప్ రెడ్డి - - ఎలాంటి పోటి పరీక్షలోనైనా విజయరత్న స్కూల్ విద్యార్థులు సత్తాచాటుతున్నారని డైరెక్టర్లు విజయసేనా రెడ్డి,నరేంద్రనాద్,నరసింహ,శ్రీనివాస్ రెడ్డిలు అన్నారు.సైన్స్ ఒలంపియాడ్ ఫౌండేషన్ నిర్వహించిన పోటీ పరీక్షలలో విజయరత్న విద్యార్థులు ప్రతిష్టాత్మకమైన అంతర్జాతీయ ఇంగ్లీష్ ఒలంపియాడ్ 25 మెడల్స్,అంతర్జాతీయ జనరల్ ఒలంపియాడ్ లో 22 మెడల్స్ సాదించి విద్యార్థులు మరోమారు తమ సత్తా చాటారు.గోల్డ్ మెడల్స్ సాదించిన విద్యార్థులను డైరెక్టర్లు ప్రశంసించారు.ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ఈ ఘనత సాదించినందుకు మాకు గర్వకారణంగా ఉందని వారి పట్టుదల,కృషి విజయానికి కారణమని కొనియాడారు.ఇది మా ఉపాధ్యాయ బృందం నిర్విరామ శిక్షణ,తల్లిదండ్రుల సహకారం విద్యార్థుల నిరంతర కృషికి అద్దం పడుతోందని పేర్కొన్నారు.మా విద్యార్థులు భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు.ప్రతి విద్యార్థి స్కూల్ దశ నుండే ఒక లక్ష్యాన్ని పెట్టుకుని దానికి తగినట్లుగా పట్టుదలతో ముందుకు సాగాలన్నారు.పేదరికాన్ని జయించాలంటే చదువు ఒక్కటే మార్గమని తెలిపారు.మెడల్స్ పొందిన ప్రతి విద్యార్థికి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ ఇంకా ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని ఆకాంక్షించారు.

## మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 క్యాలెండర్ ఆవిష్కరణ



శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి 5: ఈరోజు పెద్దపల్లి జిల్లా డిఎం అండ్ హెచ్ ఓ ఆఫీస్ నందు మన మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్ 2025 డైరీ,క్యాలెండర్ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ అన్న ప్రసన్నకుమారి మేడంచే ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లాప్రోగ్రాం ఆఫీసర్స్ డాక్టర్ శ్రీరామ్, డాక్టర్ వాణిశ్రీ, డాక్టర్ సుధాకర్ రెడ్డి, డాక్టర్ రాజమౌళి, రాష్ట్ర శాఖ నుండి ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి శ్రీ బి దేవి సింగ్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ మరియు నూతనంగా ఎన్నికైనటువంటి జిల్లా అధ్యక్షులు ఉమామహేశ్వర్ , ప్రధాన కార్యదర్శి భరత్ కుమార్ , తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ గెజిటెడ్ఆఫీసర్స్ అసోసియేషన్ సభ్యులు ఎస్ వెంకటేశ్వర్లు, కే రమేష్, బి సాలమ్మ, దయామణి, శ్రీ కలిముద్దీన్, సువార్త, సరస్వతి, షీలా రాణి సభ్యులు అందరూ పాల్గొనడం జరిగింది

## ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను పరిశీలించిన రామగుండం సిపి

ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు

పరీక్షా కేంద్రాల వద్ద 163 బి ఎన్ ఎస్ ఎస్ -2023 అమలు



శుభోదయం న్యూస్/ పెద్దపల్లి జిల్లా ప్రతినిధి మహంకాళి మార్చి 5 :గోదావరిఖని లోని బాలుర ప్రభుత్వ జూనియర్ కళాశాల, రామగుండంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల ఇంటర్మీడియట్ వార్షిక పరీక్ష కేంద్రాలను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్ పరిశీలించి పరీక్షలు జరుగుతున్న తీరును అధికారులను అడిగి తెలుసుకున్నారు. బందోబస్తు నిర్వహిస్తున్న పోలీస్ అధికారులకు సిబ్బందికి పటిష్టమైన బందోబస్తు గురించి తగు సూచనలు సలహాలు చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి, మంచిర్యాల జోన్ పరిధిలో ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల సందర్భంగా పరీక్షా కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. పరీక్షలు జరిగే సమయంలో సిబ్బంది అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరీక్షా కేంద్రాలకు పేపరు వచ్చేటప్పుడు, పరీక్ష అనంతరం జవాబు పత్రాలు తీసుకొని వెళ్లేటప్పుడు తప్పకుండా ఎస్కార్ట్ ఉండాలని సూచించారు. పరీక్షలు జరిగే సమయంలో అధికారులు పెట్రోలింగ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి, రవీందర్ లు, రామగుండం సీఐ ఓప్రవీణ్ కుమార్, రామగుండం ఎస్ఐ సంధ్య రాణి, సిసి హరీష్, సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి ( శుభోదయం న్యూస్) వర్గల్ మండల కేంద్రానికి చెందిన పసుల లింగం (50). ముదిరాజ్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడని గౌరారం ఎస్సై కరుణాకర్ రెడ్డి తెలిపారు ఎస్సై వివరాల ప్రకారం పసుల లింగం తన సొంత పనిమీద తూప్రాన్ వెళ్లి వస్తున్న క్రమంలో మంగళవారం రాత్రి 10: 40 నిమిషాలకు నాచారం గ్రామం వద్ద ఉన్న సిరి విత్తనాల కంపెనీ ముందు తన ఇన్నోవా వాహనాన్ని అతివేగం అజాగ్రత్తగా నడపడంతో రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్తంభానికి ఢీకొనడంతో లింగం తన చాతి భాగానికి బలమైన గాయాలు అయ్యాయని వర్గల్ కు చెందిన బెస్థ నవీన్ లింగం కుటుంబ సభ్యులకు సమాచారం ఇవ్వడంతో వెంటనే కుటుంబ సభ్యులు అక్కడికి వెళ్లి 108 వాహనంలో గజ్వేల్ ప్రభుత్వాసుపత్రికి తరలించగా డాక్టర్ల సూచన మేరకు అక్కడి నుంచి ములుగు లోని ఆర్వియం ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడని మృతునికి భార్య కుమార్తె, కుమారుడు ఉన్నారు. భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు

## : మీనాక్షి నటరాజన్ నీ కలిసిన అనిల్ రెడ్డి



వర్గల్ మండల రిపోర్టర్ విష్ణువర్ధన్ రెడ్డి (శుభోదయం న్యూస్) మార్చి 5: బుధవారం గాంధీభవన్ లో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ వ్యవహారాల ఇంచార్జ్ మీనాక్షి నటరాజ్ ని సిద్దిపేట జిల్లా యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శెట్టిపల్లి అనిల్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అనిల్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ కాంగ్రెస్ పార్టీ మరింత బలపడాలంటే యువజన కాంగ్రెస్ కీలకపాత్ర పోషించాలని మీనాక్షి నటరాజన్ అన్నారని పార్టీ కోసం పనిచేసినోళ్లకే పదవులు లభిస్తాయని ఇకపై గజ్వేల్ సిద్దిపేట నియోజకవర్గాలపై ప్రత్యేక ఫోకస్ చూపుతానన్నారని ఏవైనా ఇబ్బందులు ఉంటే తనను నేరుగా కలవాలని సూచించారని నేతల పనితీరును బట్టి పదవులు లభిస్తాయని ఇకపై గజ్వేల్ నియోజకవర్గంలో ప్రజల్లో మమేకమై కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని తెలిపారని అనిల్ రెడ్డి అన్నారు

## తిమ్మంపేటలో అగ్ని ప్రమాదం ఇల్లు దగ్ధం



మంగపేట, మండల రిపోర్టర్ - తులసి (శుభోదయం న్యూస్):ప్రమాదవశాత్తు మంటలు అంటుకొని ఓ ఇల్లు దగ్ధమైన ఘటన మంగపేట మండలంలో జరిగింది స్థానికులు తెలిపిన వివరాలు తిమ్మంపేట గ్రామానికి చెందిన గోమాసు సమ్మయ్య( 75) ఆయన మనవడు శశినాద్ కలిసి ఉండేవారు ఇల్లు బుధవారం రాత్రి సుమారు 7 గంటల ప్రాంతంలో ఒక్కసారిగా మంటలు అంటుకొని కాలిపోయింది ఇంట్లోని వస్తువులు విలువైన పత్రాలు కాలిపోయినట్టు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.

## తెలంగాణ తిరుమల బ్రహ్మోత్సవాల్లో ఎంఎల్ఏ పోచారం




బీర్కూర్ మండలం తిమ్మాపూర్ శివారులోని "తెలంగాణ తిరుమల దేవస్థానం"



బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ రోజు కార్యక్రమంలో పూజ, యజ్ఞంలో సతీసమేతంగా పాల్గొన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు,



బాన్సువాడ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ పోచారం శ్రీనివాస రెడ్డి - పుష్ప దంపతులుపోచారం గారితో కలిసి యజ్ఞంలో పాల్గొన్న పోచారం కుటుంబ సభ్యులు శ్రీ పోచారం శంభురెడ్డి- ప్రేమల గారు, శ్రీ పోచారం సురేందర్ రెడ్డి గారు ఉదయం



నుంచి శ్రీ శ్రీ శ్రీ దేవనాథ రామానుజ జీయర్ స్వామి వారిచే తీర్థ గోష్ఠి, శ్రీ విష్వక్సేన అరాధనం పుణ్యాహవచనం, యాగశాల ప్రవేశం అగ్నిప్రతిష్టాపనతో హొమం,చతుస్తానార్చనం, ధ్వజారోహణం, బలిహారణం, పూర్ణాహుతి అనంతరం మాడవీధుల్లో పెద్ద శేష వాహనంపై స్వామి వారిని ఊరేగించారుసాయంకాలం శ్రీ విష్ణు సహస్రనామ పారాయణం అనంతరం మాడవీధుల్లో పెద్ద సింహ వాహనంపై స్వామి వారిని ఊరేగించారుఆలయ కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు, నియోజకవర్గంలోని ప్రజాప్రతినిధులు, నాయకులు ఈ బ్రహ్మోత్సవాలలో పాల్గొన్నారు.

## జాతరలో ఆకతాయిలు అప్రమత్తంగా ఉండాలి

మద్యం తాగి ఎటువంటి అలజడులు సృష్టించిన కఠినం చర్యలు తప్పవు

సిఐ వెంకటేశ్వరావు, ఎస్ ఐ నవీన్ కుమార్ వెల్లడి



(శుభోదయం న్యూస్), జీలుగుమిల్లి : మండల కేంద్రంలో కొలువై ఉన్న శ్రీ జగదాంబ తల్లి ఉత్సవాలు గురువారం నుంచి ప్రారంభం కావడంతో బుధవారం సర్కిల్ కార్యాలయంలో సీఐ వెంకటేశ్వరరావు మీడియాతో మాట్లాడుతూ ఉత్సవాలు జరిగే 7 రోజులపాటు పోలీస్ బందోబస్తు మరియు నిఘా ఏర్పాట్లు పటిష్టంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఉత్సవాలకు వచ్చే భక్తులకు ఎటువంటి అవంచనీయ సంఘటనలు కానీ, జాతరకు వచ్చే మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన, మద్యం తాగి వచ్చి అలజడులు సృష్టించిన పాత గొడవలు పురస్కరించుకొని జాతరలో ఎలాంటి గొడవలు పెట్టుకున్న సరే వాళ్ళ మీద చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటేశ్వరావు తెలిపారు. అలాగే ఆర్గనైజర్స్ పెట్టే ప్రోగ్రమ్స్ లో కానీ ఎటువంటి అసాంగిక కార్య కలాపాలకు కానీ, అసభ్య ముఖ్య ప్రదర్శనాలకు కానీ ఎటువంటి పర్మిషన్ లేదని సిఐ తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరు కుటుంబం సామెతంగా వచ్చి ఈ జాతరను సంతోషంగా వీక్షించుకునే విధంగా ఆర్గనైజర్స్ కి కూడ వివరించడం జరిగిందని సి ఐ తెలిపారు. కొంత మంది యువత వర్గ పోరుగా ఉండి రెండు గ్రూప్ లుగా వీడిపోయి వాళ్ళ యొక్క బల ప్రదర్శనలు ఒకరికి ఒకరు చూసుకుంటారన్నా విషయం మా దృష్టటికి రావడం జరిగిందని, ఇది ఇలాగే కొనసాగితే వాళ్ళ మీద కఠిన చర్యలు తీసుకుంటామని సిఐ వెంకటేశ్వరావు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నవీన్ కుమార్, సిబ్బంది ఎర్రయ్య, కిషోర్, లక్ష్మణ్ పాల్గొన్నారు. .

## భద్రత సమిష్టి బాధ్యత



రెంటచింతల, మండల రిపోర్టర్ -శ్రీనివాసరావు (శుభోదయం న్యూస్) : దేశ ఆర్థికాభివృద్ధికి, ప్రజల ఉపాధికి బాటలు వేసే పరిశ్రమలు, కర్మాగారాల్లో శ్రమిస్తూ సేవలందిస్తున్న కార్మికుల భద్రత సమిష్టి బాధ్యతయని డిప్యూటీ చీఫ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ కె పరమేశ్వరరావు అన్నారు. 54 వ జాతీయ భద్రతా దినోత్సవం పురస్కరించుకుని మండల పరిధిలోని పరాశక్తి సిమెంట్ కర్మాగారంలో బుధవారం భద్రత వారోత్సవాలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ వృత్తి పట్ల అంకితభావాన్ని తెలియపరిచేందుకు భద్రతా దినోత్సవాలు దోహదపడతాయన్నారు. భద్రతకు ప్రాధాన్యతనిస్తే ఉద్యోగి పనితీరు పెరిగి కంపెనీ వృద్ధిలోకి వస్తుందన్నారు. ఉద్యోగుల పని సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి, సురక్షితమైన పని వాతావరణం నిర్వహణకు ఉద్యోగ భద్రత ముఖ్యమన్నారు. ఇది పరిశ్రమ అభివృద్ధికి, లాభదాయతకు దోహదం చేస్తుందన్నారు. ఉద్యోగులకు సరైన భద్రతా విధానాలు కల్పించకపోతే చట్టపరంగా నేరమన్నారు. కర్మాగారాల్లో ప్రతి కార్మికుడు భద్రతకు ప్రాధాన్యమిచ్చి జాగ్రత్తలు పాటించాలన్నారు.



యాజమాన్యాలు ఫ్యాక్టరీస్ చట్టాలను, ప్రభుత్వం నిబంధనలను అనుసరిస్తూ ప్రతిక్షణం అప్రమత్తంగా ఉంటూ కార్మికుల భద్రతకు చర్యలు తీసుకోవడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని సూచించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో డీజీఎం గణపతిరాజు, వెంకట్రావు, మల్లికార్జున, జీఎం చంద్రశేఖర్, సేఫ్టీ మేనేజర్ జగదీష్ రెడ్డి, ఫ్యాక్టరీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## పాదదర్శకంగా ధాన్యం కొనుగోళ్లు : జాయింట్ కలెక్టర్



(శుభోదయం న్యూస్) బిట్రగుంట: తేమశాతాన్ని లెక్కించేందుకుమాయిశ్చర్ మీటరు, అవసరమైనగోతం సంచులుసిబ్బందికిసైతంశిక్షణఇచ్చిధాన్యాన్నికొనుగోలుకేంద్రంద్వారా కొనుగోలుచేసేందుకుసర్వంసిద్ధంగాఉంంచారనిరైతులుఈసదవకాశాన్ని వినియోగించుకోవాలనిజిల్లాసంయుక్తకలెక్టర్కార్తీక్బుధవారం రైతులకుపిలుపునిచ్చాడు.బోగోలుమేజరుపంచాయతీచెంచులక్ష్మీపురంలోనిధాన్యంకొనుగోలుకేంద్రాన్నిఆయన ఆకస్మికంగాతనిఖీ చేశాడు.ఈసందర్భంగాఆయనమాట్లాడుతూ ధాన్యంకొనుగోలు కేంద్రాలలోఎలాంటిఅవకతవకలుజరగకూడదనిఅధికారులకు ఖచ్చితమైనఆ దేశాలుజారీచేశామన్నాడు .కొనుగోలుకేంద్రంలోజరిగే ప్రతివిషయాన్నిఆన్ లైన్లో పొందుపరిచిపూర్తిపాదదర్శకంగాకొనుగోళ్లు జరపడంతోపాటు రైతులకుసకాలంలోడబ్బులుచెల్లించేలాచర్యలు తీసుకుంటున్నామన్నారు.పై కార్యక్రమంలోఆయనవెంటస్థానిక తెలుగుదేశంనాయకులు, పౌరసరఫరాలశాఖ,వ్యవసాయ శాఖఅధికారులుతదితరులు ఉన్నారు.



## ఉత్తమ లైన్మెన్ గా రామదాసు..



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్): మండల పరిధిలోనే జొన్నగిరి గ్రామంలో విద్యుత్ శాఖలో లైన్మెన్ గా పనిచేస్తున్న రామదాసు ను ఉత్తమ లైన్మెన్ గా ఎంపిక చేసి ఆదోని ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ హరి సన్మానించారు. కేంద్ర ప్రభుత్వం ఉత్తమ లైన్మెన్ గా ప్రకటించాలని ఉత్తర్వుల మేరకు జొన్నగిరి లైన్మెన్ రామదాసును డివిజన్లో ఉత్తమ లైన్మెన్ గా ఎంపిక చేసి సన్మానించారు .ఈ సందర్భంగా సన్మాన గ్రహీత లైన్మెన్ రామదాసు మాట్లాడుతూ తనకు ఉత్తమ లైన్మెన్ గా ఎంపిక చేసి తనకు అవార్డు రావడం ఎంతో సంతోషదాయకమని, మరింత పట్టుదలతో పనిచేసి విద్యుత్ శాఖకు మంచి పేరు తీసుకొస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఖాజావలి, మండల ఇంజనీర్ మహేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎన్ సి డి సర్వేను వేగవంతంగా చేపట్టాలి : నోడల్ అధికారి డాక్టర్ రఘు



తుగ్గలి, మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ):ప్రభుత్వము ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్ సి డి సర్వే ను గ్రామస్థాయిలో పనిచేస్తున్న ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు వేగవంతంగా చేపట్టాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ నోడల్ అధికారి డాక్టర్ రఘు అన్నారు. బుధవారం తుగ్గలి, పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందితో మాట్లాడుతూ ఎన్ సి డి సర్వే ను సకాలంలో వేగవంతంగా చేపట్టాలని ఆయన తెలిపారు. అలాగే ప్రస్తుతము వేసవి ఉన్నందున ప్రజలను వడదెబ్బకు గురికాకుండా అప్రమత్తం చేయాలని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్మాసిస్టు రమేష్, స్టాఫ్ నర్స్ రామలక్ష్మి, డి ఎం అండ్ హెచ్ ఓ కార్యాలయ సిబ్బంది సయ్యద్ ఖలీల్ భాష తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల లో మంచినీటి సమస్య తలెత్తుకుండా చూడాలి.... ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప...




తుగ్గలి,మండల రిపోర్టర్ మాధవ్ (శుభోదయం న్యూస్ ):మండలంలోని అన్ని గ్రామాలలో వేసవి సందర్భంగా మంచినీటి సమస్య తలెత్తుకుండా చూడాలని ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప అధికారులకు తెలిపారు. బుధవారం మండల పరిషత్తు సమావేశ భవనంలో ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప అధ్యక్షతన మండల పరిషత్తు సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పలువురు ఎంపీటీసీలు, సర్పంచులు తమ గ్రామాలలో ఉండే మంచినీటి సమస్యను పరిష్కరించాలని అధికారులు దృష్టికి తీసుకువచ్చారు. వైద్య అధికారిని డాక్టర్ హరిత మాట్లాడుతూ ప్రస్తుతం వేసవి ఉన్నందున ప్రజలు వడదెబ్బకు గురికాకుండా ఉండేందుకు తగు సూచనలు పాటించాలని ఆమె తెలిపారు. వ్యవసాయ కూలీలు, రైతులు ఉదయం 10 గంటల లోపల తమ వ్యవసాయ పనులు ముగించుకుని ఇంటికి రావాలని, తర్వాత సాయంత్రం పూట పనులు చేసుకోవాలని ఆమె తెలిపారు. ఎక్కడైనా వడదెబ్బకు గురి అయితే నిర్లక్ష్యం చేయకుండా తక్షణమే గ్రామాలలోనే హెల్త్ క్లినిక్ సెంటర్లకు, లేదా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చి వైద్య సేవలు పొందాలని ఆమె తెలిపారు.అనంతరం వివిధ శాఖ అధికారులు తమ శాఖలకు సంబంధించిన విషయాలను సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎంపీపీ అద్దంకి ఎర్ర నాగప్ప మాట్లాడుతూ గ్రామాలలో జరుగుతున్న పనులలో స్థానిక ప్రజా ప్రతినిధులను భాగస్వాములుగా చేయాలని తెలిపారు. అంతేకాక ప్రస్తుతము వేసవి రానున్నడంతో గ్రామాలలో ఎలాంటి మంచినీటి సమస్య ఏర్పడకుండా అధికారులు, సర్పంచులు సంయుక్తంగా కలిసి చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పులికొండ నాయక్, వైస్ ఎంపీపీ మల్లికార్జున్ రెడ్డి, ఎంపీడీవో విశ్వమోహన్ ,యు ఓ ఆర్ డి శ్రీహరి, ఎంపీటీసీ లు సర్పంచు లు అధికారులు పాల్గొన్నారు.

శుభోదయం

సంపాదకీయం

# వ్యక్తిగత ప్రపంచం

## (విశ్లేషణ)

‘ఒక గ్రంథాలయం, ఒక గార్డెన్ ఉందంటే నీకు కావాల్సినవన్నీ ఉన్నట్టే’ అన్నారు రోమన్ తత్వవేత్త సిసిరో. ఆ రెండింటితో పాటు ఇంకా ఎన్నో ఉన్నప్పటికీ, కేవలం గ్రంథాలయం గురించే ముచ్చటగా తలుచుకున్నారు ఇటీవల ముగిసిన ‘జైపూర్ లిటరేచర్ ఫెస్టివల్’లో తల్లి, రచయిత్రి సుధామూర్తితో అక్షతామూర్తి (బ్రిటన్ మాజీ ప్రధాని రిషీ సునాక్ భార్య) సంభాషిస్తూ తల్లికీ, తండ్రి (నారాయణ మూర్తి)కీ విడి పర్సనల్ లైబ్రరీలు ఉండేవనీబీ తల్లి దగ్గర సాహిత్యం, చరిత్ర పుస్తకాలుంటే, తండ్రి దగ్గర సైన్సు, టెక్నాలజీ పుస్తకాలుండేవనీబీ తానూ, తమ్ముడు రోహన్ రెంటినీ కలగలిపి చదివేవారమనీ చెప్పారు. అన్నట్టూ, రోహన్ మూర్తి పూనికతో 2015లో ప్రారంభమైన ‘మూర్తి క్లాసికల్ లైబ్రరీ ఆఫ్ ఇండియా’ భారత సాహిత్యంలోని అన్ని క్లాసిక్స్ ఆంగ్లానువాదాలను ప్రచురిస్తోంది. ఏమైనా ఈ ‘ఇన్ఫోసిస్’ కుటుంబం పర్సనల్ లైబ్రరీ అనే భావనను మరోసారి సాహిత్య పాఠకులకు తియ్యగా గుర్తుచేసింది. వ్యక్తిగత లైబ్రరీ అనేదానికి నిర్దిష్ట కొలతలు లేవు. అన్ని సైజుల్లో, షేపుల్లో ఉంటుంది. అసలు ఏ ఆకృతి లేకుండా కేవలం పుస్తకాల దొంతర రూపంలోనూ ఉండొచ్చు. ఒంటరి పాఠకుడిగానూ, జీతం లేని లైబ్రేరియన్‌గానూ ద్విపాత్రాభినయం చేసే ఒకరి లైబ్రరీ ఇంకొకరి లైబ్రరీలా ఉండదు. అది వారి అభిరుచికీ, సౌకర్యానికీ అద్దం. పుస్తకాలను అక్షర క్రమంలో పెట్టుకుంటామా, సైజుల వారీగానా, వర్గీకరణ పరంగానా, రచయితల పరంగానా అన్నది వారి వారి ఛాయిస్. ఠక్కున తీసి చదువుకోగలిగే ఫేవరెట్స్ ఎక్కడ పెట్టుకోవాలో, రిఫరెన్స్ కోసం అవసరమయ్యే పుస్తకాలు ఎటువైపుంచాలో, ఎప్పుడోగానీ తీయమని తెలిసేవి ఎటు పక్కుంచాలో, అసలు ప్రతిపూటా తీయడం వల్ల నలిగిపొయ్యే నిఘంటువుల లాంటివి ఎక్కడ ఉంచితే మేలో, కొనడమేగానీ ఎన్నడూ పేజీ తిప్పిన పాపానపోని పుస్తకాలను ఏం చేయాలో ఎవరిది వారికే తెలుస్తుంది. ఏ పుస్తకం పక్కన ఏది వస్తే చెలిమి చేసినట్టుంటుందో, దేని పక్కన ఏది రాకుండా చూసుకుంటే గొడవ తప్పించినట్టు అవుతుందో కూడా చూసుకోవాలి.లైబ్రరీ అనేది భిన్న రూపాలుగా విస్తరించి ఉంటుందనేది నిజమే అయినా, ప్రాథమికంగా అది అచ్చు పుస్తకాల నిలయం. అమెరికా రచయిత్రి సూసన్ సోంటాగ్ దగ్గర 15,000 పుస్తకాల భారీ భాండాగారం ఉండేది. వాటిని ఆమె ఆర్ట్, ఆర్కిటెక్చర్, తత్వశాస్త్రం, మనస్తత్వశాస్త్రం, చరిత్ర, మతం... ఇలా ప్రక్రియలుగా విభజించి పెట్టుకునేవారు. అర్జెంటీనా– కెనడా రచయిత ఆల్బెర్టో మాంగ్వ్యాల్ దగ్గర ఏకంగా 35,000 పుస్తకాలు ఉన్నాయి.వాటిని ఎక్కడా సరిగ్గా సర్దుకోలేక ఫ్రాన్స్‌లో అవి పట్టేంతటి ఒక పాత భవంతి దొరికితే దాన్ని ఆయన కొనేశారు. ఇక అబ్బురపరిచే మేధానిధి లాంటి ‘బాబాసాహెబ్’ అంబేద్కర్ తన జీవితకాలంలో తన నివాసం ‘రాజగృహ’లో సుమారు యాభై వేల పుస్తకాలను సేకరించారు. ప్రపంచంలోనే అతి పెద్ద వ్యక్తిగత గ్రంథాలయాల్లో ఇదీ ఒకటి. వందల నుంచి వేల పుస్తకాల ఇంటి లైబ్రరీలు ఉన్న రచయితలు, సాహిత్య ప్రేమికులు తెలుగులోనూ గురజాడ అప్పారావు నుంచి మొదలుకొని ఎందరో ఉన్నారు.సాహిత్య వాసన ఉన్నవారికైనా ఒకరి ఇంటికెళ్తే ముందు చూపు పడేది వారింట్లో ఉన్న పుస్తకాలపైనే! అది సంభాషణకు మంచి ఊతం కాగలదు. కానీ అన్నీ మూటగట్టేసి అటక మీద పెట్టేసే జీవితపు కరుకు వాస్తవంలోకి మనుషులు జారిపోతున్నారు. అందుకే కనీసం ప్రదర్శన నిమిత్తం అయినా లైబ్రరీలు ఇళ్లల్లో ఆకర్షణగా ఉండటం లేదు. చేతిలో పుస్తకంతో కనబడటం పాత వాసనగా మారిపోయింది. కలిసి ఒక సినిమాకో, షాపింగ్‌కో వెళ్లినట్టుగా స్నేహంగా లైబ్రరీకి వెళ్లడం అనేది ట్రెండీగా ఉండటం లేదు.అందుకే పర్సనల్ లైబ్రరీలు అటుండనీ, అసలు లైబ్రరీలే తగ్గిపోతున్నాయి. పుస్తకాలను చదవడం బరువైపోతోంది, వాటిని నిర్వహించడం భారమైపోతోంది. “మనం చదివిన స్కూల్ లైబ్రరీలోని తెలుగు పుస్తకాలు గత పాతికేళ్లుగా చదివినవాళ్లు లేరుట. తీసేస్తున్నారని తెలిసి కొంచెం సొమ్ము ఇచ్చి కొనేశాను’ అంటూ విశ్వం నుంచి మెసేజ్” అని మొదలవుతుంది విజయ కర్రా రాసిన ‘ఆ ఒక్కటి’ కథ. కథానాయకుడు పదో తరగతిలో ఉన్నప్పుడు రాసిన ప్రేమలేఖను ఆ అమ్మాయికి ఇచ్చే ధైర్యం లేక ఒక పుస్తకంలో పెడతాడు.ఇన్నింట్లో ఆ పుస్తకం ఏమిటో ఇన్నేళ్ల తర్వాత వెతకడం ఇందులో కథ. ఆ పుస్తకాల డబ్బాలు విప్పుతు న్నప్పుడు బయటపడే తెలుగు, బెంగాలీ, సంస్కృత, రష్యన్ రచయితల పేర్లు బయటికి చదువు కోవడం పుస్తక ప్రేమికులకు మాత్రమే అర్థమయ్యే సంతోషం. చివరకు ‘భ్రమరవాసిని’ నవల ఆఖరు పేజీలలో ఆ ప్రేమలేఖ బయటపడుతుంది. అలా ‘మన జాతి సంపద’ ఏమిటో తెలుస్తుంది.ఇటాలియన్ రచయిత అంబెర్తో ఎకో వ్యక్తిగత గ్రంథాలయంలో ముప్పై వేలకు పైగా పుస్తకాలు ఉండేవి. ఇందులో చాలా పుస్తకాలు చదవనివి ఉంటాయని దీన్ని ‘యాంటీ–లైబ్రరీ’ అని అభివర్ణించారు లెబనీస్–అమెరికన్ వ్యాసకర్త నసీమ్ నికోలస్ తలాబ్. ఒక్క క్లిక్ దూరంలో వందల ఈ–బుక్స్ అందుబాటులో ఉన్న సాంకేతిక యుగంలో, అవసరమైనది ఇట్టే బ్రౌజ్ చేయడం వీలుకాక పుస్తకాల దొంతరలన్నీ తిప్పి తిప్పలు పడాల్సిన పరిస్థితిలో... మన ఇంట్లో ‘స్పేస్’ ఇవ్వాల్సివచ్చే భౌతిక పుస్తకం విలువైనది అయివుండాలి.కానీ పుస్తకాలంటూ ఇంట్లో ఉండాలి. ఎందుకంటే డిజిటల్ పుస్తకం చదివిన ఫీలివ్వదుబీ పుస్తకంలోని విషయమే తప్ప, ఆ పుస్తకం బయటి వ్యవహారంతో ముడిపడే జ్ఞాపకాన్నివ్వదు. మనసుకు నచ్చే కొన్ని పుస్తకాలతో అయినా ఇంటిని అలంకరించుకుందాం. గుండెల్లో భౌతిక పుస్తకాన్ని పదిలపరుచుకుందాం.

# ట్రంప్ ‘గోల్డ్ కార్డ్’ వీసాను తిరస్కరించిన బిలియనీర్లు.. కారణమిదే




అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రవేశపెట్టిన %వి%5 మిలియన్ ‘గోల్డ్ కార్డ్’ వీసా పథకానికి పెద్దగా ఆదరణ లభించడం లేదు. దీంతో ఈ పథకం విఫలమైందని అర్థమవుతోంది.. ఎందుకంటే ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ వ్యాపారవేత్తలు ఈ పథకంపై పెద్దగా ఆసక్తి చూపించడం లేదు. ఫోర్బ్స్ నిర్వహించిన తాజా సర్వే ప్రకారం, 18 మంది బిలియనీర్‌లలో దాదాపు మూడొంతులు ఈ పథకంలో పాల్గొనడం గురించి ఆలోచించలేదని పేర్కొన్నారు.

– గోల్డ్ కార్డ్ వీసా లక్ష్యం ఏమిటి?

ట్రంప్ ప్రభుత్వ పరిపాలనలో ప్రవేశపెట్టిన ఈ ప్రత్యేక వీసా పథకం ద్వారా విదేశీ బిలియనీర్‌లు అమెరికాలో ప్రాపర్టీ కొనుగోలు చేయడం, వ్యాపారాలను ప్రారంభించడం, దేశీయ పెట్టుబడులు పెంచడం అనే లక్ష్యంతో ముందుకు తీసుకువచ్చారు. కానీ ఈ పథకం బిలియనీర్ల నుంచి ఆశించిన విధంగా స్పందనను పొందలేకపోయింది.

– బిలియనీర్లు ఎందుకు ఆసక్తి చూపడం లేదు?

ఫోర్బ్స్ నివేదిక ప్రకారం, ఈ పథకంపై బిలియనీర్‌ల ఆసక్తి తక్కువగా ఉండడానికి కొన్ని ముఖ్యమైన కారణాలు ఉన్నాయి. ఫోర్బ్స్ నిర్వహించిన ఒక సర్వే ప్రకారం, 18 మంది బిలియనీర్‌లలో దాదాపు మూడొంతులు ఈ పథకంలో ఆసక్తి లేదని తెలిపారు. “ధనికులు ఈ వీసాను ఎందుకు ఉపయోగించుకోవాలి అనేది అర్థం కావడం లేదు” అని ఒక రష్యన్ బిలియనీర్ అన్నారు. మరొకరు “ఇప్పుడు వ్యాపార ఆలోచనలను చాలా తక్కువ ఖర్చుతో అమలు చేయాలని చూస్తున్నాం. దీని కోసం %వి%5 మిలియన్ ఖర్చు చేయాలనే అవసరం వస్తుంది?” అని వ్యాఖ్యానించారు. భారతదేశంలోని రెండో అతిపెద్ద హాస్పిటల్ చెయిన్ చైర్మన్ అయిన అభయ్ సోయి ఈ పథకాన్ని పూర్తిగా తిరస్కరించారు. “ఈ శతాబ్దంలో భారతదేశం తప్ప మరే దేశపు పౌరుడిగా నేను ఉండదలచుకోను అని ఆయన స్పష్టం చేశారు.

–వీసా తీసుకోకపోవడానికి ప్రధాన కారణాలు ఇవీ

అమెరికా వలస విధానాల అనిశ్చితి : ట్రంప్ పాలనలో వలస విధానాలు తరచుగా మారిపోతుంటాయి. దీనివల్ల పెట్టుబడిదారులు అమెరికాలో స్థిరపడటంపై సందేహాన్ని వ్యక్తం చేస్తున్నారు. వీరికి ఇప్పటికే ప్రీమియం వీసా మార్గాలు అందుబాటులో ఉండటం : చాలా మంది బిలియనీర్‌లు ఇప్పటికే ఇతర ప్రత్యేక వీసా పథకాల ద్వారా అమెరికాలో బస చేసేందుకు వీలుగా మార్గాలను ఏర్పరుచుకున్నారు.

పన్నుల భారం : అమెరికాలో పెట్టుబడులు పెడితే అధిక పన్నులు విధించే అవకాశం ఉండటంతో కొందరు దీని వైపు ఆసక్తిని కోల్పోయారు.

వేరే దేశాల్లో మెరుగైన అవకాశాలు : కెనడా, యూకే, ఆస్ట్రేలియా వంటి దేశాలు సులభమైన పెట్టుబడి వీసా విధానాలను అమలు చేయడంతో బిలియనీర్‌లు వాటిని ఎంపిక చేసుకుంటున్నారు.

– గోల్డ్ కార్డ్ వీసా పథకం భవిష్యత్తు?

ఈ పథకం ప్రస్తుత పరిస్థితుల్లో విజయవంతం కావడానికి అవకాశాలు తక్కువగానే ఉన్నాయి. అమెరికా వీసా విధానాలు మరింత సౌలభ్యంగా మారితే.. పెట్టుబడిదారులకు అనుకూలమైన విధంగా ప్రణాళికలు రూపొందిస్తే మాత్రమే ఇది విజయవంతం కావచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. అలాగే, కొత్తగా రాబోయే అధ్యక్షుల పరిపాలన ఏ విధంగా వీసా విధానాలను మార్చుతుందో కూడా కీలకంగా మారనుంది. ఈ నేపథ్యంలో అమెరికా పెట్టుబడిదారులకు మరింత అనుకూలమైన అవకాశాలను సృష్టించగలిగితే మాత్రమే బిలియనీర్‌లు ‘గోల్డ్ కార్డ్’ వీసాకు ఆసక్తి కనబరచే అవకాశముంది.

# ప్రగతి రథానికి మహిళాశక్తి

## అద్దె ప్రాతిపదికన ఆర్‌టిసికి బస్సులు అందించనున్న మహిళా సంఘాలు

## తొలి విడతలో 150 మహిళా సంఘాలకు

## 150 బస్సులు మంత్రి సీతక్క వెల్లడి





హైదరాబాద్: మహిళల అభ్యున్నతి ద్వారా నే తెలంగాణ ప్రగతి సాధ్యం అవుతుందని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి సీతక్క అన్నారు. తమ ప్రజా ప్రభుత్వం 17 రకాల వ్యాపారాల్లో మహిళాలను ప్రో త్సహిస్తోందని తెలిపారు. ఇప్పటి వరకు దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళా సంఘాల ద్వారా టిజిఎస్ ఆర్టీసి అద్దె బ స్సులను నడప బోతున్నామని వివరించారు. మహిళా సం ఘాలకు ఆర్టీసి అద్దె బస్సులు నడిపేందుకు అనువుగా మంగళవారం ప్రభుత్వం జివో జారీ చేసిన సందర్భంగా మంత్రి సీతక్క విలేకరులతో మాట్లాడుతూ మొదటి విడతలో 150 ఆర్టీసి బస్సులను, దశల వారీగా మరిన్ని బస్సులను మహిళా సంఘాల ద్వారా కొనుగోలు చేయించి ఆర్టీసికి అద్దెకు ఇచ్చే విధంగా ప్రతిపాదనలు సిద్ధం చేశామని తెలిపారు. భవిష్యత్తులో అన్ని ఆర్టీసి అద్దె బస్సులు మహిళలకు కేటాయించే విధంగా విధి విధానాలు రూపొందిస్తున్నామని తెలిపారు. ఆ తర్వాత మిగిలిన మండల సమాఖ్యలకు 450 ఆర్టీసీ అద్దె బస్సులు కొనుగోలు చేయనున్నట్లు ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు. దీంతో పాటు మరిన్ని వ్యాపారాల్లోకి మహిళలను ప్రొత్సహించేలా తమ ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. మార్చి 8న పరెడ్ గ్రౌండ్‌లో ఇందిరా మహిళా శక్తి- 2025 ద్వారా తమ కార్యాచరణను ప్రకటిస్తామని తెలిపారు. ప్రతి నెల ఒక్కో బస్సుకు రూ. 77, 220 అద్దె ఆర్టీసీ చెల్లించనుంది. బస్సుల కొనుగోలు కోసం మహిళా సంఘాలకు బ్యాంకు గ్యారంటీ ప్రభుత్వం ఇవ్వనుంది. దీంతో దేశంలోనే తొలిసారిగా మహిళా సంఘాల ద్వారా ఆర్టీసీ బస్సులు నడవనున్నాయని అధికార పార్టీ వర్గాలు తెలిపాయి. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 8న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ వేదికగా 50 బస్సులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్ లాంఛనంగా ప్రారంభించనున్నారు.

ఆర్టీసి అద్దె బస్సుల పథకం వివరాలు

మొదటి విడతలో 150 మండల మహిళా సమాఖ్యలకు మొత్తం 150 ఆర్టీసీ అద్దె బస్సులు కేటాయింపు జరుగుతోంది. ఒక్కో బస్సు విలువ రూ.36 లక్షలు ఉంటుంది. ఒక్కో మండల సమాఖ్య, ఒక్కొ బస్సును కొనుగోలు చేసి ఆర్టీసికి అద్దె ఇస్తుంది. ఇందుకు గాను నెలకు అద్దె రూపంలో మండల సమాఖ్యకు ఆర్టీసి రూ.77, 220 చెల్లిస్తుంది. డిమాండ్‌కు అనుగుణంగా ఆయా డిపోలకు ఆయా బస్సులను వినయోగిస్తారు. మొదటి విడతలో ఉమ్మడి మహబూబ్‌నగర్, ఖమ్మం, వరంగల్, కరీంనగర్ జిల్లాల మహిళా సమాఖ్యలకు ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది. ఈ నాలుగు ఉమ్మడి జిల్లాల పరిధిలో ఆర్థికంగా పరిపుష్టిగా ఉన్న 150 మండల సమాఖ్యలను ఎంపిక చేసిన ప్రభుత్వం పరెడ్ గ్రౌండ్ వేదికగా మార్చి 8న మహిళా బస్సులను ప్రారంభించనుంది. ఇందిరా మహిళా శక్తి ప్రాధాన్యతను చాటి చెప్పెలా బస్సుపై డిజైన్లు రూపొందించారు.

# లిథియం నుంచి యురేనియం వరకు.. ఉక్రెయిన్ ఖనిజ కాంతులు



అమెరికా, ఉక్రెయిన్ దేశాల మధ్య జరిగిన ఖనిజాల ఒప్పందంపై సఫలీకృతం కాలేదు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోడిమిర్ జెలెన్‌స్కీ మధ్య వైట్‌హౌస్‌లో జరిగిన వివాదాస్పద ఓవల్ ఆఫీస్ సమావేశం తర్వాత అమెరికా, ఉక్రెయిన్ మధ్య ఆశించిన ఖనిజాల ఒప్పందంపై సంతకాలు జరగలేదు.ప్రతిపాదిత పునర్నిర్మాణ పెట్టుబడి నిధి “ఖనిజాలు, హైడ్రోకార్బన్లు, చమురు, వాయు నిక్షేపాలను” సూచిస్తోంది. మరీ ముఖ్యంగా లౌడ్ స్పీకర్లు, కంప్యూటర్ హార్డ్ డ్రైవ్ లతో సహా హైటెక్ ఉత్పత్తుల తయారీకి కీలకమైన లోహాలపై ట్రంప్ ప్రభుత్వం ఆసక్తి చూపుతోంది.ఓ వైపు రష్యాతో యుద్ధం.. మరో వైపు అమెరికాతో ఖనిజాల ఒప్పందం నేపథ్యంలో ఉక్రెయిన్ ఖనిజ సంపద ప్రపంచ దేశాల దృష్టిని ఆకర్షించింది. దాదాపు 15 ట్రిలియన్ డాలర్ల విలువైన ఖనిజ వనరులను కలిగి ఉన్నట్లు ఉక్రెయిన్ చెప్పుకుంటోంది. దీని ప్రకారం.. ఇది ఐరోపాలో అత్యంత ఖనిజ వనరులు కలిగిన దేశాలలో ఉక్రెయిన్ ఒకటి. ఇక్కడ లిథియం, టైటానియం, యురేనియం నిల్వలు అధికంగా ఉన్నాయి.

**ఖనిజ వనరుల సంపద**

ఉక్రేనియన్ జియాలజికల్ సర్వే నుండి వచ్చిన డేటా ప్రకారం ఉక్రెయిన్ ప్రపంచంలోని ఖనిజ వనరులలో సుమారు 5% కలిగి ఉంది. వీటిలో అమెరికా కీలకమైనవిగా భావించే 50 పదార్థాలలో 23 ఉన్నాయి. ఉక్రెయిన్ వైవిధ్యమైన భౌగోళిక భూభాగం విలువైన ఖనిజాల విస్తృత శ్రేణికి నిలయంగా ఉంది.

లిథియం నిల్వలు

ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద లిథియం నిల్వలను కలిగి ఉంది. ఇది ఎలక్ట్రిక్ వాహనాలు, పునరుత్పాదక శక్తి నిల్వలలో ఉపయోగించే లిథియం–అయాన్ బ్యాటరీలకు కీలకమైన భాగం. క్లీన్ ఎనర్జీ సొల్యూషన్స్ వైపు మళ్లడం వల్ల లిథియంకు పెరుగుతున్న డిమాండ్ ఉక్రెయిన్ లిథియం నిక్షేపాల వ్యూహాత్మక ప్రాముఖ్యతను తెలిజేస్తోంది.

టైటానియం నిల్వలు

ఏరోస్పేస్, సైనిక, వైద్య అనువర్తనాలకు కీలక లోహమైన టైటానియం నిల్వలు ఉక్రెయిన్‌లోనే అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో వెలికితీస్తున్న టైటానియం ఖనిజంలో 7 శాతం ఇక్కడి నుంచే వస్తోంది.

యురేనియం నిల్వలు

లిథియం టైటానియంతో పాటు , ఉక్రెయిన్ ఐరోపాలో అతిపెద్ద యురేనియం నిల్వలకు నిలయంగా ఉంది. ఇది అణుశక్తి ఉత్పత్తికి ఒక కీలక వనరు. ఇక్కడి యురేనియం నిక్షేపాలు ప్రపంచ ఇంధన అవసరాలకు సహకరిస్తూ శిలాజ ఇంధనాలపై ఆధారపడటాన్ని తగ్గించడంలో గణనీయమైన పాత్ర పోషిస్తున్నాయి.

భౌగోళిక, రాజకీయ, ఆర్థిక ప్రభావాలు

ఉక్రెయిన్ ఖనిజ సంపద వ్యూహాత్మక ప్రాముఖ్యత అతిశయోక్తి కాదు. డిఫెన్స్, హైటెక్, ఏరోస్పేస్, గ్రీన్ ఎనర్జీ వంటి పరిశ్రమలకు ఈ వనరుల అందుబాటు కీలకం. రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ, కీలకమైన ఖనిజాల కోసం ప్రపంచ పోటీ ఉక్రెయిన్ నిక్షేపాలపై ఆసక్తిని పెంచింది.

సవాళ్లు.. అవకాశాలు


ఉక్రెయిన్ ఖనిజ సంపద గణనీయమైన అవకాశాలను అందిస్తుండగా, పరిగణించవలసిన సవాళ్లు కూడా ఉన్నాయి. ఈ ఖనిజాల వెలికితీత, ప్రాసెసింగ్ కు గణనీయమైన మూలధన పెట్టుబడి సాంకేతిక నైపుణ్యం అవసరం. అదనంగా, రష్యాతో కొనసాగుతున్న సంఘర్షణ మైనింగ్ కార్యకలాపాల స్థిరత్వం భద్రతకు ప్రమాదాలను కలిగిస్తుంది. ఈ సవాళ్లు ఉన్నప్పటికీ, అవసరమైన వనరుల ప్రధాన ప్రపంచ సరఫరాదారుగా ఉక్రెయిన్ సామర్థ్యం బలంగా ఉంది. ఈ దేశం తన ఖనిజ సంపదను సద్వినియోగం చేసుకునే సామర్థ్యం గణనీయమైన ఆర్థిక లాభాలను ఇస్తుంది. ప్రపంచ సరఫరా గొలుసుల వైవిధ్యతకు దోహదం చేస్తుంది.

## అమెరికా సుంకాలపై డబ్ల్యుటిఒకు కెనడా ఫిర్యాదు




జెనీవా : అమెరికా అధ్యక్షులు ట్రంప్ విధిస్తున్న సుంకాల పెంపుదలపై కెనడా ఫిర్యాదు చేసినట్లు ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) బుధవారం ధృవీకరించింది. "యుఎస్ ప్రభుత్వం మాకు వేరే మార్గం లేకుండా చేసింది" అని మంగళవారం సాయంత్రం డబ్ల్యుటిఒలో కెనడా శాశ్వత రాయబారి నాడియా థియోడర్ లింక్డ్ఇన్‌లో పేర్కొన్నారు. అమెరికా విధించిన సుంకాలపై ట్రంప్ యంత్రాంగంతో డబ్ల్యుటిఒ సంప్రదింపులు జరపాలని కెనడా ప్రభుత్వం తరపున అభ్యర్థించినట్లు ఆమె తెలిపారు. "అమెరికా విధించిన తాజా సుంకాలపై చైనా ఫిర్యాదును అనుసరించి, అదనపు సుంకాలపై కెనడా మంగళవారం డబ్ల్యుటిఒలో అమెరికాకు వ్యతిరేకంగా వివాద చర్యలను ప్రారంభించింది" అని డబ్ల్యుటిఒ అధికారి ఒకరు ధృవీకరించారు. జనవరి 20న ట్రంప్ తిరిగి అధికారం చేపట్టిన కొద్ది రోజులకే అక్రమ వలసలు, డ్రగ్స్ అక్రమ రవాణాను అడ్డుకోవడంలో విఫలమయ్యారని ఆరోపిస్తూ, కెనడా, మెక్సికో దిగుమతులపై 25 శాతం సుంకాలను విధిస్తున్నట్లు ప్రకటించారు.

## మహారాష్ట్ర మంత్రి శిక్షపై స్టే విధించిన సెషన్స్ కోర్టు



ముంబయి : మహారాష్ట్ర మంత్రికి మెజిస్ట్రేట్ కోర్టు విధించిన శిక్షపై నాసిక్‌లోని సెషన్స్ కోర్టు బుధవారం స్టే విధించింది. 1995నాటి మోసం, ఫోర్జరీ కేసులో మెజిస్ట్రేట్ కోర్టు ఈ నెల 20న ఎన్‌సిపి (అజిత్ పవార్ వర్గం) నేత, మహారాష్ట్ర వ్యవసాయ మంత్రి మాణిక్‌రావ్ కోకాటే, ఆయన సోదరుడు సునీల్ కోకాటేలను దోషులుగా నిర్ధారిస్తూ రెండేళ్ల జైలు శిక్ష విధించిన సంగతి తెలిసిందే. మరో ఇద్దరిని నిర్దోషులుగా విడుదల చేసింది. ఈ తీర్పుపై స్టే విధించాలంటూ ఆ సోదరులు జిల్లా జడ్జి 1 మరియు అదనపు సెషన్స్ జడ్జి (నాసిక్) ఎన్.వి.జివానే ఎదుట అప్పీల్ దాఖలు చేశారు. వారి అప్పీల్‌పై నేడు విచారణకు స్వీకరించిన సెషన్స్ కోర్టు స్టే విధించింది. ప్రభుత్వ కోటా కింద ప్లాట్ల పొందేందుకు నకిలీ డాక్యుమెంట్‌లు సమర్పించారంటూ మాజీ మంత్రి టి.ఎస్.డిఘోలే (లేటు) ఫిర్యాదు చేశారు. మాణిక్‌రావ్ కోకాటే, ఆయన సోదరునికి నాసిక్‌లోని యోలాకర్ మాల ప్రాంతంలోని కాలేజ్ రోడ్‌లో తక్కువ ఆదాయ సమూహం (ఎల్‌ఐజి) కోసం ముఖ్యమంత్రి 10 శాతం స్వేచ్ఛాదికార కోటా కింద రెండు ప్లాట్‌లను కేటాయించారు. అయితే ప్లాట్ల కోసం తాము ఎల్‌ఐజి వర్గానికి చెందినవారమని, నగరంలో తమకు సొంత ఇల్లు లేదని తప్పుడు వాదనలు చేశారని ఫిర్యాదులో పేర్కొన్నారు. దర్యాప్తు అనంతరం , కోకాటే సోదరులు, మరో ఇద్దరిపై నాసిక్‌లోని సర్కార్వాడ పోలీస్‌స్టేషన్‌లో మోసం, ఫోర్జరీ మరియు ఇతర నేరాల కింద కేసు నమోదైంది.

## '1971 జనగణన ఆధారంగా డీలిమిటేషన్'పై ప్రధాని హామీ ఇవ్వాలి : స్టాలిన్



చెన్నై : డీలిమిటేషన్‌పై ముఖ్యమంత్రి స్టాలిన్ నేతృత్వంలో బుధవారం అఖిల పక్ష సమావేశం జరిగింది. డీలిమిటేషన్‌పై ప్రధాని మోడీ లిఖిత పూర్వక హామీ ఇవ్వాలని కోరుతూ అఖిల పక్ష సమావేశం ఒక తీర్మానాన్ని ఆమోదించింది. ఒకవేళ డీలిమిటేషన్ చేపడితే.. 2026 నుండి రానున్న 30 ఏళ్ల వరకు 1971 జనగణన ఆధారంగా ఉండాలని పార్లమెంటులో ప్రధాని మోడీ హామీ ఇవ్వాలని తీర్మానంలో స్పష్టం చేశారు. ఈ డిమాండ్లు, ఆందోళనలను ముందుకు తీసుకువెళ్లేందుకు, ఈ సమస్యపై అవగాహన కల్పించేందుకు దక్షిణాదిరాష్ట్రాల ఎంపిలతో జాయింట్ యాక్షన్ కమిటీని ఏర్పాటు చేయనున్నట్లు స్టాలిన్ ప్రకటించారు. జనగణన ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే దక్షిణాది రాష్ట్రాలపై పడే ప్రభావాలు సహా ఐదు తీర్మానాలను సమావేశంలో ఆమోదించారు. డీలిమిటేషన్‌పై తమిళనాడు సచివాలయంలో జరిగిన సమావేశానికి డికెంకె నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అధ్యక్షత వహించింది. డీలిమిటేషన్ దక్షిణాది రాష్ట్రాల తలలపై వేలాడుతున్న కత్తి వంటిదని ఈ సమావేశంలో సిఎం స్టాలిన్ పునరుద్ఘాటించారు. స్టాలిన్ మాట్లాడుతూ.. పెద్ద హక్కుల పోరాటాన్ని ముందుకు తీసుకువెళ్లేందుకు తమిళనాడు యత్నిస్తోందని అన్నారు. 2026లో జనాభా ఆధారంగా కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ నియోజకవర్గాలను పునర్విభజిస్తోందని అన్నారు. అయితే భారత దేశ ముఖ్యమైన లక్ష్యం జనాభా నియంత్రణ, ఈ అంశంలో తమిళనాడు విజయం సాధించింది. కుటుంబ నియంత్రణ, మహిళా సాధికారత మరియు ఆరోగ్యం ఆధారంగా ఈవిజయాన్ని సాధించామని అన్నారు. ప్రస్తుత 543 పార్లమెంటు నియోజకవర్గాలు కొనసాగితే, తక్కువ జనాభా కారణంగా మన పార్లమెంటు నియోజకవర్గాల సంఖ్య తగ్గే అవకాశం ఉందని అన్నారు. డీలిమిటేషన్ జరిగితే తమిళనాడు ఎనిమిది సీట్లను కోల్పోవచ్చని అన్నారు. తమిళనాడుకు 39 మంది ఎంపిలకు బదులుగా కేవలం 32 మంది ఎంపిలు మాత్రమే ఉంటారని అన్నారు. ఒకవేళ పార్లమెంటు నియోజకవర్గాలు 848కి పెరిగి, ప్రస్తుత శాతం ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే, తమిళనాడుకు 22 సీట్లు అధికంగా వస్తాయని , కానీ ప్రస్తుత జనాభా ఆధారంగా డీలిమిటేషన్ జరిగితే తమిళనాడుకు పది సీట్లు మాత్రమే అదనంగా వస్తాయని, 12 సీట్లను కోల్పోతామని అన్నారు. ఈ సమావేశానికి 55 మందికి పైగా రాజకీయ పార్టీలు, పలు సంస్థల నేతలు, ప్రతినిధులు హాజరయ్యారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి షణ్ముఖం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ముత్తరసన్ సహా కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్యే సెల్వపెరుంతగై, అన్నాడిఎంకె ఆర్గనైజింగ్ సెక్రటరీ డి. జయకుమార్, ఎంఎన్‌ఎం అధ్యక్షులు కమల్‌హాసన్, విసికె అధ్యక్షుడు తిరుమవల్వన్, ఎండిఎంకె అధ్యక్షులు వైకో, టివికె జనరల్ సెక్రటరీ ఎన్. ఆనంద్, తమిళగ వజ్వురిమై కట్చి వ్యవస్థాపకులు వేల్మురుగన్, పిఎంకె అధ్యక్షురాలు అన్బుమణి, ద్రవిడర్ కజగం నేత వీరమణి మరియు ఇతర పార్టీ నేతలు, ప్రతినిధులు హాజరయ్యారు.

## ఏపీ శాసనమండలి సమావేశాలు



అమరావతి : ఏపీ శాసనమండలి సమావేశాలు బుధవారం ప్రారంభమయ్యాయి ప్రశ్నోత్తరాల సమయంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానమిస్తున్నారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ల రాజీనామాల వ్యవహారంపై శాసన మండలిలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య వాడీవేడీ చర్చ సాగింది. వీసీలను బలవంతంగా రాజీనామా చేయించారని వైసిపి ఎమ్మెల్సీ బత్స సత్యనారాయణ ఆరోపించారు. దీనిపై మంత్రి లోకేష్ స్పందించారు. వీసీలను బెదిరించినట్లు ఎవరూ చెప్పలేదన్నారు. ఇందుకు ఆధారాలు లేకపోవడంతో వెంటనే ప్రివిలైజ్ మోషన్‌ను తీసుకోవాలని మండలి ఛైర్మన్‌ను మంత్రి కోరారు. అదేవిధంగా వైస్ ఛాన్సలర్ల రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు అనే పదం ఎక్కడా లేదని లోకేష్ స్పష్టం చేశారు. వారిని బెదిరించామనేది అవాస్తవమని అన్నారు. విద్యాశాఖపై ఎంతసేపైనా చర్చించేందుకు తాము సిద్ధమని అన్నారు. వైసిపి నియమించిన వీసీలకు బేసిక్ ఇంగ్లిష్ గ్రామర్ కూడా రాదని వ్యంగాస్త్రాలు సంధించారు. వారి రాజీనామా లేఖల్లో బెదిరించినట్లు ఆరోపణలు ఉన్నాయా ? అని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలోనూ పలు యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్లు రిజైన్ చేశారని గుర్తు చేశారు.

# 'పరీక్షా' కాలం



సాధారణంగా మార్చి అనగానే మనకు గుర్తొచ్చేది వేసవికాలం. విద్యార్థులకు మాత్రం 'పరీక్షా' కాలం. నేటి నుంచి ఇంటర్ వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. షెడ్యూల్ ప్రకారం ఈనెల ఇరవైఐదు వరకు కొనసాగుతాయి. ఈ పరీక్షలు నడుస్తుండగానే ఇరవై ఒకటి నుంచి ఎస్సెస్సీ ఎగ్జామ్స్ స్టార్ట్ అవుతాయి. ఇవి ఏప్రిల్ నాలుగుతో ముగుస్తాయి. పరీక్షలనగానే విద్యార్థులను సహజంగానే ఒక భయం వెంటా డుతుంది. అనవసరపు ఆందోళన శారీరక, భావోద్వేగ ప్రతికూలతలకు దారితీస్తుంది. ముఖ్యంగా తల్లితండ్రులు, ఉపాధ్యాయులు పిల్లలపై అతిగా ఆశలు పెట్టుకోవడం, సహచరుల ఫలితాలను చూసి ఆత్మన్యూనతకు గురికావడం సాధారణం. ప్రతికూల ఒత్తిడి పెరిగిన విద్యార్థుల్లో ఏకాగ్రత సడలడం, టెన్షన్ పెరగడం, అనుకున్న స్థాయిలో రాణించకపోవడం జరిగేదే. అంతమాత్రాన జీవితమంతా ఏదో అయిపోయిందనే భ్రమలో వారిని ముంచకూడదు. దీంతో పరీక్షలు సరిగా రాయనివారు, ఫెయిల్ అవుతామేమోనన్న ఆందోళనలో ఉన్నవారు మరింత కుంగుబాటుకు లోనవుతారు. అలాంటి పరిస్థితి రాకుండా చూడాలి. నేడు విద్యార్థులు చిన్నచిన్న కారణాలకే దారుణమైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. పరీక్షలు తప్పుతామేమోనని, లేదంటే ఫెయిల య్యామని క్షణికావేశానికి లోనై బలవన్మరణాలకు పాల్పడు తున్నారు. ఎన్నో ఆశలతో కనిపెంచిన తల్లిదండ్రులకు కడుపుకోతను మిగులుస్తున్నారు. గతేడాది ఇంటర్ ఫెయిలయ్యామని ఎనిమిది మంది విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. హాస్టల్ బాత్రూం గదిలో ఉరేసుకుని, రైలుపట్టాలపై పడి, గడ్డి మందుతాగి, సూసైడ్ నోట్‌రాసి ఇలా అర్ధాంతరంగా తనువులు చాలించారు. ఇది అత్యంత బాధాకరం. ఈ చావులన్నింటికీ మూలాన్ని పరిశీలిస్తే మానసిక ఒత్తిడి ఒకటైతే, తల్లిదండ్రులు ఏమంటారోనన్న భయం, యాజమాన్యాల వేధింపులు మరోటి. పోయిన సం వత్సరం అనుశ్రీ అనే విద్యార్థి ఇంగ్లీష్ రావడం లేదని సూసైడ్ చేసుకుని తల్లిదండ్రులకు తీరనివేదన మిగిల్చింది. ఇంగ్లీష్ అనేదే జీవితమా? అది లేకుంటే బతకలేమా? తెలుగులో చదువుకున్న వారికి ఉద్యోగాలు రావా, లేవా? మిమ్మల్ని పెంచిపెద్ద చేసిన తల్లిదండ్రులకు ఎందుకీ శోకం? ఒక్కసారైనా వారి స్థానంలో ఉండి ఆలోచించారా? శివ కుమార్ అనే విద్యార్థి కూడా 'క్షమించండి నాన్న. మీరు నాకోసం ఎన్నో చేశారు. కానీ నేను పరీక్షకు హాజరు కాలేకపోయాను' అని సూసైడ్‌నోట్ రాసి కెనాల్‌లో దూకి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఎందుకీ అఘాయిత్యం? కారణాలేవైనా ఉండొచ్చు. పరీక్షకు హాజరు కాకపోవడం చనిపోయేంత పెద్దతప్పా? సప్లిమెంటరీ రాసుకోవచ్చు, లేదంటే మరో ఏడాది అను కున్న ఫలితాలు సాధించవచ్చు. రెండు పదులు కూడా నిండని వయసు, అప్పుడే జీవితం అయిపోదు కదా. లక్ష్యసాధనలో కొందరు తొందరగా, మరికొందరు ఆలస్యంగా చేరుకుంటారు. అంతమాత్రనా తమ జీవితమే వ్యర్థమనే స్థాయికి రావడం, ఆలా ఆలోచించడం, కొత్తదారుల్ని అన్వేషించకపోవడమే. 'ఏదీ తనంతట తన దరికి రాదు, శోధించి సాధించాలి' అంటారు శ్రీశ్రీ. మనిషి జీవితంలో ముఖ్యమైన కాలాన్ని సద్వినియోగం చేసుకోవడంతో పాటు సరైనమార్గాన్ని ఎంచుకోవడం కీలకం. చక్కని ప్రణాళికతో పాటు ఒత్తిడికి అధిగమించడం ప్రధానం. మరో అంశం విద్యార్థులను ప్రోత్సహించడం. ఇది ఉపాధ్యాయ, అధ్యాపకుల కర్తవ్యం. ఎందుకంటే, ఇటీవల వికారాబాద్‌లో జరిగిన ఓ ఘటన టీచర్ల బాధ్యతారహిత్యాన్ని బహిర్గతపరిచింది. సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో జరిగిన టెన్త్‌క్లాస్ ఫేర్‌వెల్ పార్టీలో పెద్దయ్యాక ఏమవుదామనుకుంటున్నావు? అని ఓ బాలికను టీచర్ ప్రశ్నించగా వెటర్నరీ డాక్టర్‌ను అవుతానని బదు లిచ్చింది. 'నీ ముఖానికి డాక్టర్‌వు అవుతావా? మెడికల్ షాపు పెట్టుకుని బతుకు' అని చిన్నతనంగా మాట్లాడటంతో బాలిక స్కూల్ బిల్డింగ్‌పై నుంచి దూకగా కాలు విరిగింది. దీనికి బాధ్యతెవరిది? సమాజాన్ని ప్రభావితం చేసే వృత్తిలో ఉండి ఇలా అవమానించడం సహేతుకం అనిపించుకోదు. ఇంకో విషయం విద్యాసంస్థల యాజమాన్యం. పోటీ ర్యాంకులతో తమకే అడ్మిషన్లు ఎక్కువగా రావాలని ఆ భారమంతా విద్యార్థుల మీద వేయడం. విద్యార్థి చురుకుదనంగా ఉండాలంటే ఒక్క చదువే కాదు, ఆటాపా టలతో పాటు ఉల్లాసంగా,ఉత్సాహంగా పెరిగే వాతావరణం కూడా అవసరం. విద్యార్థులను ర్యాంకులు తెచ్చే యంత్రాలుగా చూస్తే వారికి కూడా లైఫ్ అంటే చదువులు, ర్యాంకులు అనే భావన కలుగుతుంది. వీరి ఎదుగుదలలో తల్లిదండ్రులది ముఖ్యపాత్ర. తమ పిల్లలు ఉన్నతమైన చదువులు చదివి పెద్ద ఉద్యోగంలో స్థిరపడాలని కలలు కంటారు. ఫలితాలు తారుమారైతే మాత్రం సహించరు. ఇది వారి పిల్లల్ని దూరం చేసుకోవడమే. ఏం జరిగినా ఫర్వాలేదనే భరోసానివ్వాలి. పరీక్షలనేవి ముగింపు కాదు, అలాగని ప్రారంభమూ కాదు. ఎన్నో అవకాశాలు వస్తుంటాయి, పోతుంటాయి. బాగా రాసినారాయకపోయినా ఉండాల్సింది ఆత్మవిశ్వాసం. ఇదిఉంటే చాలు ఈరోజు ఓడినా రేపు గెలుస్తామ, న్న ఆశ నిన్ను నిరంతరం శ్రమించేలా, తపించేలా చేస్తుంది. నేటి విద్యార్థి లోకానికి మనం ఇవ్వాల్సిందిదే.

# ఫీల్‌గుడ్ భ్రమలు!



తొమ్మిది నెలల కాలంలోనే ఊహించని ప్రగతి సాకారమైందని సోషియో ఎకనామిక్ సర్వే పేర్కొనడం అతిశయోక్తి. వైఎస్‌ఆర్‌సిపి నేతృత్వంలోని ప్రభుత్వం రాష్ట్రాన్ని దివాళా తీయించిందని ఊరూవాడా ప్రచారం చేసిన టిడిపి కూటమి నేతలు ఇంతటి స్వల్పకాలంలో అంచనాలకు మించి అభివృద్ధి చేస్తే అభినందించవచ్చు. కాని, కనీసం ఒక్క ఏడాదైనా పూర్తి కాకుండానే అంతగొప్ప అభివృద్ధి సాధ్యమా! ఫీల్ గుడ్ భ్రమలు సృష్టించేందుకు తాపత్రయం ఈ నివేదిక అంతటా కనిపిస్తోంది. దానికే 'అన్నీ' మంచి శకునములే' అని కొందరు యోగ్యతాపత్రాలివ్వడం ఎంతవరకు సబబు? 2024- 25లో 12.94 శాతం వృద్ధి రేటుతో 16.06 లక్షల కోట్ల జిఎస్‌డిపి నమోదవుతుందని, తాజాగా అసెంబ్లీలో ప్రవేశపెట్టిన ఈ సర్వే అంచనా వేసింది. జాతీయ తలసరి ఆదాయం రూ.2,00,162కి మించి రాష్ట్ర తలసరి ఆదాయం రూ.2,68,653 నమోదవుతుందని పేర్కొంది. ఈ నెల 31తో ముగియనున్న ఈ ఆర్థిక సంవత్సరంలో మొత్తంగా రాష్ట్ర ప్రజల జీవన ప్రమాణాలు పెరిగాయని తేల్చేసింది. కుబేరులకు, సామాన్యులకు మధ్య పెరుగుతున్న తీవ్ర అంతరాల విషయం ఏమాత్రం పట్టించుకోలేదు. కూటమి ప్రభుత్వ జోక్యంతో ఉల్లి ధరలను నియంత్రించినట్లు వివరించిన సర్వే భారీగా పెరిగిన ఇతర నిత్యావసర వస్తువుల ధరల విషయాన్ని దాటేసింది. వ్యవసాయరంగం రూ.5.19 లక్షల కోట్ల అదనపు స్థూల విలువను జోడిస్తుందని, సాగులో 15.86 శాతం, మత్స్యరంగంలో 16 శాతం వృద్ధి రేటు ఉంటుందని వివరించింది. పారిశ్రామిక రంగం 6.71 శాతం, సేవల రంగం 11.70 శాతం వృద్ధి, కమ్యూనికేషన్ 15. 28 శాతం, బ్యాంకింగ్, బీమా రంగాలు 14.61 శాతం వృద్ధి నమోదవుతుందని అంచనా వేసింది. కాని, పెరుగుతున్న నిత్య జీవితావసర ఖర్చులు గురించిన ఆందోళన కనిపించడం లేదు. మరోవైపు స్వర్ణాంధ్ర విజన్ 2047 లక్ష్యాలను నిర్దేశించింది. రాష్ట్రాన్ని ప్రపంచ ఆర్థిక శక్తిగా మార్చడం, స్థూల ఉత్పత్తిని 2.4 ట్రిలియన్లకు పెంచడం, నిరుద్యోగితను 5.8 శాతం నుంచి 2 శాతం కంటే తగ్గించడం, మహిళా శ్రమ శక్తి భాగస్వామ్యాన్ని 80 శాతానికి పెంచడం, 95 శాతం కంటే ఎక్కువమంది శ్రామికులను నైపుణ్యం కలిగిన వారిగా మార్చడం వంటి భారీ లక్ష్యాలు ఉన్నాయి. 22 ఏళ్ల తరువాతి లక్ష్యాల సంగతి సరే! ఈ ఐదేళ్లలో అలాంటి నిర్దిష్ట లక్ష్యాలను నిర్దేశించుకుని, కార్యాచరణలోకి దిగితేనే సార్థకత. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని విమర్శలు ఎక్కుపెట్టిన కూటమి పాలనలో తొమ్మిది నెలల్లోనే రాష్ట్ర అప్పు రూ.4,91,734 కోట్ల నుంచి రూ.5,64,488 కోట్లకు చేరింది. రాష్ట్ర స్థూల ఉత్పత్తిలో అప్పుల శాతం గత ఏడాది 34.58 శాతం కాగా, 2024-25కి 35.15 శాతానికి పెరిగింది. మరి 'కూటమి' పాలనలో కూడా రాష్ట్రం అప్పుల కుప్పగానే మారుతోంది కదా! నీతి ఆయోగ్ రూపొందించిన మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ (ఎంపిఐ) ఆధారంగానే రాష్ట్ర ప్రణాళికా శాఖ రూపొందించిన లెక్కల ప్రకారమే 0.002 ఎంపిఐ స్కోరుతో కేరళ అతి తక్కువ పేదరికాన్ని కలిగివుంది. లక్షల కోట్లు పేదరిక నిర్మూలన కోసం ఖర్చు చేస్తున్నామని చెప్పుకుంటున్న రాష్ట్రప్రభుత్వం ఆ రాష్ట్రంతో పోలిస్తే 0.025 ఎంపిఐ స్కోర్‌తో తొమ్మిదో స్థానంలో ఉండటానికి కారణాలేమిటో విశ్లేషించాలి. మన పొరుగు రాష్ట్రం తెలంగాణతో పోల్చినా ఒక స్థానం దిగువన ఉన్నాం. పేదరికానికి కొలబద్దలుగా ఉన్న అన్ని కీలక అంశాల్లోనూ వెనుకబాటే. పౌష్టికాహారంలో సిక్కిం అగ్రస్థానంలో ఉంటే మనం పదోస్థానంలో ఉన్నార. శిశు మరణాల నివారణలోనూ, ప్రసూతి ఆరోగ్య సేవల్లోనూ కేరళ అగ్రస్థానంలో ఉంటే, మనం 11వ స్థానానికే పరిమితమయ్యాం. బడిలో పిల్లలను చేర్చడం, డ్రాపవుట్లు లేకుండా చూడటం, తాగునీరు, విద్యుత్. ఇలా అన్నింటా వెనుకబాటే! అంతెందుకు ఒక్క అంశంలోనూ దేశంలో తొలిస్థానంలో లేకపోవడమే మన పాలకుల తీరును ఎత్తిచూపుతుంది. సోషియో ఎకనామిక్ సర్వే వాస్తవ పరిస్థితిని అంచనా వేసి, దాని ఆధారంగా పరిస్థితిని చక్కదిద్దేందుకు మంచి సాధనం. అందుకు భిన్నంగా ఆత్మస్తుతి, పరనిందకు పరిమితమైతే ప్రయోజనం ఉండదు సరికదా పొరపాటు గుణపాఠాలకు దారితీస్తుంది.

## అంటార్కిటికాలో ప్రమాదకర పరిణామం
## మంచు కరుగుదలే ప్రధాన కారణం
## వాతావరణ సమతుల్యతకు కీలకమైన ఏసీసీ
## ఇంకా నెమ్మదిస్తే ప్రపంచమంతా విపత్తులే
## 'క్లైమేట్ చేంజ్' విపరిణామానికి నిదర్శనం

పర్యావరణ మార్పుల తాలూకు విపరిణామాలు ఊహాతీత వేగంతో ప్రపంచాన్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. ధ్రువాల వద్ద మంచు ఎన్నడూ లేనంత వేగంతో కరిగిపోతుండటం కొన్నేళ్లుగా మనమంతా చూస్తున్న భయానక పరిణామమే. ఇది మరో పెను ప్రమాదానికి కూడా దారి తీస్తోందని తాజా అధ్యయనం ఒకటి తేల్చింది. అంటార్కిటికాలో అత్యంత బలమైన సముద్ర ప్రవాహ గతి కొన్నేళ్లుగా క్రమంగా నెమ్మదిస్తూ వస్తోందని వెల్లడించింది. అంటార్కిటికా వద్ద భారీ మంచు ప్రమాదకర వేగంతో కరుగుతుండటమే ఇందుకు కారణమని వివరించింది. ప్రపంచ వాతావరణాన్ని క్రమబద్ధీకరించడంలో ఈ ప్రవాహానిదే అతి కీలకపాత్ర. అంతేగాక మహాసముద్రాల ప్రవాహాల గతి కూడా చాలావరకు ఈ ప్రవాహ గతిమీదే ఆధారపడి ఉంటుంది. "లక్షలాది ఏళ్లుగా సమతుల్యంగా కొనసాగుతూ వస్తున్న అత్యంత సంక్లిష్టమైన ఈ ప్రవాహం కూడా పర్యావరణ మార్పుల దెబ్బకు గాడి తప్పుతుండటం అత్యంత ఆందోళనకరం. ఇదిలాగే కొనసాగితే మానవాళి ఊహాతీతమైన పర్యావరణ విపత్తులు ఎదుర్కోవాల్సి వస్తుంది" అని అధ్యయనం హెచ్చరించింది.

ఏసీసీ... పెట్టనికోట!

ప్రపంచ పర్యావరణ సమతుల్యతకు అంటార్కిటికా అత్యంత కీలకమైనది. అంటార్కిటిక్ సర్కంపోలార్ కరెంట్ (ఏసీసీ)గా పిలిచే అక్కడి మహాసముద్ర ప్రవాహం ఈ విషయంలో పెద్దన్న పాత్ర పోషిస్తుంటుంది. ఇది ప్రపంచంలోనే అత్యంత బలమైన సముద్ర ప్రవాహం! పశ్చిమం నుంచి తూర్పుగా అంటార్కిటికా మహాసముద్రం పొడవునా సాగే ఈ ప్రవాహం ప్రపంచ వాతావరణాన్ని, ఇతర సముద్ర ప్రవాహాల గతిని నిత్యం నియంత్రిస్తూ ఉంటుంది. అంతేగాక ప్రధానంగా వేటాడే తత్వముండే ఇతర ప్రాంతాల్లోని సముద్ర జీవరాశులు అంటార్కిటికా జలాల్లోకి ప్రవేశించకుండా ప్రాకృతిక అడ్డుగోడలా కూడా ఏసీసీ నిలుస్తుంది. ఒక్కమాటలో చెప్పాలంటే మానవాళి మనుగడకు ఇది పెట్టనికోట వంటిది. గ్లోబల్ వార్మింగ్

# ఆ సముద్ర ప్రవాహం... నెమ్మదిస్తోంది!



తదితరాల దెబ్బకు అంటార్కిటికాలోని అపారమైన మంచు కొన్నేళ్లుగా శరవేగంగా కరుగుతోంది. దాంతో అపార స్వచ్ఛ జలరాశి నిరంతరం సముద్రంలోకి పోటెత్తుతోంది. దాని దెబ్బకు అంటార్కిటికా మహాసముద్రంలో లవణీయత, నీటి సాంద్రత మార్పుచేర్పులకు లోనవుతున్నాయి. ఇదంతా అంతిమంగా ఏసీసీపై తీవ్ర ప్రభావం చూపుతోంది. దాని ప్రవాహ గతి నానాటికీ నెమ్మదిస్తూ వస్తోంది.

ఇలా చేశారు

ఏసీసీ ప్రవాహ గతిలో మార్పు లపై ఆస్ట్రేలియాలోని యూనివర్సిటీ ఆఫ్ మెల్‌బోర్న్‌కు చెందిన పరిశోధకుల బృందం పరిశోధన చేసింది. అధ్యయనంలో భాగంగా పలు అంశాలపై సైంటిస్టులు లోతుగా దృష్టి పెట్టారు. ఆస్ట్రేలియాలోనే అత్యంత వేగవంతమైన సూపర్ కంప్యూటర్ జీఏడీఐ సాయంతో సముద్ర ప్రవాహాల్లో మార్పులు తదితరాలను కచ్చితంగా లెక్కగట్టారు. హెచ్చు రెజల్యూషన్‌తో కూడిన సముద్ర, యాక్సెస్-ఓఎం2-01 క్లైమేట్ మోడల్ సేవలను కూడా ఇందుకు వాడుకున్నారు. మహాసముద్ర ప్రవాహాలపై మంచు, స్వచ్ఛ జలరాశి ప్రభావం, తద్వారా వేడిని మోసుకుపోయే సామర్థ్యంలో హెచ్చుతగ్గులు తదితరాలను నిశితంగా పరిశీలించారు. అంతిమంగా ఇవన్నీ ఉష్ణోగ్రత, లవణీయత, పవనాల గతి తదితరాల్లో ఎలాంటి మార్పులకు కారణమవుతాయో గమనించారు. మంచు కరిగి సముద్రంలోకి చేరే అపార జలరాశి ఏసీసీ ప్రవాహాన్ని వేగవంతం చేస్తుందన్న గత పరిశోధనల ఫలితాలు సరికావని స్పష్టం చేశారు. అందుకు పూర్తి విరుద్ధంగా ఏసీసీ ప్రవాహ గతి బాగా నెమ్మదిస్తోందని తేల్చారు. తాజా పరిశోధన ఫలితాలను ఎన్విరాన్‌మెంటల్ రీసెర్చ్ లెటర్స్‌లో ప్రచురించారు.

పెను విపత్తులే...!

ఏసీసీ ఒకరకంగా ప్రపంచ వాతావరణ సమతుల్యతకు ఇంజిన్ వంటిదని అధ్యయన బృంద సభ్యుడైన అసోసియేట్ ప్రొఫెసర్ భిషగ్దత్త గయేన్ వివరించారు. "మహాసముద్రాలన్నింటికీ కన్వేయర్ బెల్ట్ మాదిరిగా ఏసీసీ పని చేస్తుంది. వేడిమి, కార్బన్ డయాక్సైడ్‌తో పాటు సముద్రంలోని జీవరాశుల మనుగడకు అత్యంత కీలకమైన పలు పోషకాలు తదితరాలు పసిఫిక్, అట్లాంటిక్, హిందూ తదితర మహాసముద్రాల మధ్య సజావుగా పంపిణీ అయ్యేలా చూస్తుంది. అది గనక పడకేసిందంటే జరిగే విపరిణామాలు అన్నీ ఇన్నీ కావు" అని ఆయన స్పష్టం చేశారు. అవేమిటంటే...

ప్రపంచవ్యాప్తంగా వాతావరణ మార్పుల్లో తీవ్రమైన హెచ్చుతగ్గులు

పలు ప్రాంతాల్లో అత్యంత వేడిమి, ఆ వెనకే అతి శీతల పరిస్థితులు

సముద్ర జలాల్లో లవణీయత పరిమాణం నానాటికీ తగ్గిపోవచ్చు

ఫలితంగా గ్లోబల్ వార్మింగ్ ప్రక్రియ మరింత వేగం పుంజుకోవచ్చు

ఇతర ప్రాంతాల సముద్ర జలాలకే పరిమితమైన నాచు, కలుపు మొక్కలు, మొలస్కా వంటి జీవులు అంటార్కిటికాలోకి ప్రవేశించవచ్చు. అదే జరిగితే అక్కడి జీవావరణ వ్యవస్థ దెబ్బ తింటుంది. ఇవి అంతిమంగా పెంగ్విన్ల వంటి స్థానిక జీవరాశుల ఆహార వనరులకు కూడా ఎసరు పెట్టవచ్చు.

## స్పీకర్‌పై సుప్రీం అసహనం



హైదరాబాద్ : బిఆర్ఎస్ ఎంఎల్ఎల అనర్హతపై మరోసారి సుప్రీంకోర్టులో మంగళవారం విచారణ జరిగింది. ప్ర భుత్వ వైఖరిపై గర్హించిన సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. మార్చి 22 వరకూ సమా ధా నం ఇవ్వాలని ఆదేశించింది. తెలంగాణలోని పది మంది బిఆర్ఎస్ ఎంఎల్ఎలపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటీషన్ల పై సుప్రీం కోర్టులో జస్టిస్ బిఆర్ గవాయి, జస్టిస్ వినోద్ చంద్రన్ ధర్మాసనం విచారించింది. ఈ సందర్భంగా తెలంగాణ ప్రభు త్వం, స్పీకర్‌పై తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ప్రతిసారీ రీజనబుల్ టై మ్ కావాలని ప్రభుత్వం కోరుతుండటంతో సుప్రీంకోర్టు మండిపడింది. రీజనబుల్ టైమ్ అంటే గడువు ముగిసే వరకా అని అసహ నం వ్యక్తం చేసింది. ప్రజాస్వామ్య విధానాలు ఏం కావాలని ప్ర శ్నించింది. ఇంకా ఎంత సమయం కావాలో చెప్పాలని కోరింది. 'ఆపరేషన్ సక్సెస్ బట్ పేషెంట్ డెడ్' అనే తీరు మంచిది కాదని జస్టిస్ బిఆర్ గవాయి చెప్పారు. బిఆర్ఎస్ తరపున సీనియర్ న్యా యవాది అర్య మ సుందరం వాదనలు విన్పించారు. ప్రతిసారీ కా వాలనే ఆలస్యం చేసే ఎత్తుగడలు అనుసరిస్తున్నారని కోర్టుకు వెల్లడించారు. తమ పార్టీ ఎంఎల్ ఎలు పార్టీ మారారంటూ స్పీకర్‌కు ఫిర్యాదు చేసి ఏడాది గడిచిందని, ఇదే అంశంపై తెలంగాణ హైకోర్టులో కూడా విచారణ జరిగిందని వివరిం చారు. సింగిల్ బెంచ్ ఇచ్చిన తీర్పును డివిజన్ బెంచ్ రివర్స్ చేసిందన్నారు. స్పీకర్ నిర్ణయం తీసుకోకపోవడం అంటే రాజ్యాంగం ఇచ్చిన విధుల నిర్వహణలో విఫలమైనట్టేనన్నారు. సరైన సమయం అంటూ స్పీకర్ కాలయాపన చేయడంపై సుప్రీంకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. మహా రాష్ట్ర తరహాలో ఎంఎల్ఎల పదవీ కాలం పూర్తయ్యే వరకు ఆగుతారా అంటూ సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇదే అంశంపై మార్చి 22 వరకు సమాధానం ఇవ్వాలంటూ తెలంగాణ అసెంబ్లీ సెక్రటరీ, ఎన్నికల సంఘం, తెలంగాణ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. విచారణను మార్చ్ 25కు వాయిదా వేసింది.

## కేదార్‌నాథ్ యాత్రికులకు కేంద్రం శుభవార్త



న్యూఢిల్లీ: ప్రముఖ శైవ క్షేత్రం కేదార్‌నాథ్‌కు వెళ్లే భక్తులకు కేంద్ర ప్రభుత్వం శుభవార్త అందించింది. కేదార్‌నాథ్‌లో రోప్‌వే నిర్మాణానికి కేంద్ర క్యాబినేట్ ఆమోదం తెలిపింది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన క్యాబినేట్ సమావేశంలో రూ.4,081 కోట్ల అంచనా వ్యయంతో చేపట్టే ఈ ప్రాజెక్టుకుప్ర గ్రీన్ సిగ్నల్ వచ్చింది. సోన ప్రయాగ్ నుంచి కేదార్‌నాథ్ వరకూ 12.9 కిలో మీటర్ల వరకూ సాగే ఈ రోప్‌వే పూర్తైతే.. 8-9 గంటల పాటు సాగే ట్రెక్కింగ్ ప్రయాణాన్ని.. కేవలం 36 నిమిషాల్లో పూర్తి చేస్తుంది. ప్రస్తుతం కేదార్‌నాథ్‌కి వెళ్లే భక్తులు గౌరీకుంఢ్ నుంచి కాలినడకన, గుర్రాలపై లేదా హెలికాప్టర్ ద్వారా కేదార్‌నాథ్ చేరుకోవాలి. కానీ, ఇప్పుడు రోప్ వే ఈ ప్రయాణాన్ని సులభతరం చేయడమే కాకుండా వృద్ధులు, దివ్యాంగ యాత్రికులకు మరింత సమ్మిళిత అనుభవాన్ని అందిస్తుంది.

## ఎమ్మెల్సీ అభ్యర్థిగా నాగబాబు పేరు ఖరారు




అమరావతి : ఎపి డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్ సోదరుడు, జనసేన నేత నాగబాబు పేరు ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఖరారయ్యింది. ఎమ్మెల్యే కోటా అభ్యర్థిగా ఆయన పేరును జనసేన అధినేత పవన్ ఖరారు చేశారు. నామినేషన్ వేయాలని నాగబాబుకు ఆయన సమాచారం ఇచ్చారు. కొద్దిరోజుల కిందట ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాల్లో రెండు టిడిపి, ఒకటి బిజెపి తీసుకున్నాయి. రాజ్యసభ అభ్యర్థుల ఎంపిక సమయంలో నాగబాబును మంత్రివర్గంలోకి తీసుకోబోతున్నట్లు టిడిపి అధ్యక్షుడు చంద్రబాబు ప్రకటించారు. పవన్ కల్యాణ్ కోరిక మేరకు తొలుత ఆయన్ను మంత్రివర్గంలోకి తీసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు భావించారు. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఒక స్థానం ఆయన కోసం కేటాయించారు. తీరా శాసనమండలి ఎన్నికల షెడ్యూలు వెలువడిన తరువాత నాగబాబుకు కార్పొరేషన్ ఛైర్మన్ పదవి ఇవ్వనున్నట్లు ప్రచారం జరిగింది. కానీ, తాజాగా ఎమ్మెల్యే కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థిగానే నాగబాబు పేరును ఖరారు చేశారు.

## ఏప్రిల్ 2 నుంచి భారత్‌పై సుంకాలు : ట్రంప్



వాషింగ్టన్ : వచ్చే నెల నుంచి భారత్‌పై సుంకాలు విధించనున్నట్లు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. తాజాగా ట్రంప్ కాంగ్రెస్ సంయుక్త సెషన్‌లో ప్రసంగించారు. దాదాపు గంట 40 నిమిషాల పాటు ట్రంప్ ప్రసంగించారు. భారత కాలమానం ప్రకారం మార్చి 4వ తేదీన ఈ సెషన్ జరిగింది. అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత కాంగ్రెస్ సెషన్‌లో ప్రసంగించడం ఇదే తొలిసారి. ఈ సెషన్‌లో భారత్, చైనా, కెనడా దేశాలపై సుంకాలు విధించనున్నట్లు స్పష్టం చేశారు. భారత్, చైనా సహా పలు దేశాలపై ఏప్రిల్ 2 నుంచి అమలులోకి రానున్నట్లు ట్రంప్ ప్రకటించారు. కాగా, కొన్ని దశాబ్దాలుగా అమెరికాపై కొన్ని దేశాలు అధిక సుంకాలు విధిస్తున్నాయి. యూరోపియన్ యూనియన్, చైనా బ్రెజిల్, భారత్ వంటి చాలా దేశాలు తమ నుంచి అధిక సుంకాలు వసూలు చేస్తున్నాయి. ఇది చాలా అన్యాయం అని ట్రంప్ చెప్పారు. భారత్ అమెరికాపై వంద శాతం కంటే ఎక్కువ సుంకాలు వసూలు చేస్తుంది. ఇక అమెరికా వసూలు చేసే దానికంటే చైనా రెండింతలు ఎక్కువగా సుంకాలు విధిస్తోంది. ఇప్పుడు తాను అధ్యక్ష బాధ్యతలు స్వీకరించిన తర్వాత తాము కూడా సుంకాలు విధించేందుకు సిద్ధమయ్యామని ట్రంప్ తెలిపారు. ఏ దేశాలు.. తమ ఉత్పత్తులపై ఎంత టారిఫ్‌లు విధిస్తాయో.. తాము కూడా అంతే సుంకాల్ని వసూలు చేస్తామని ట్రంప్ స్పష్టం చేశారు.

# వైట్‌హౌస్ రియాలిటీ షో!




రోజులన్నీ ఒకేలా ఉండవు. ఈ పరమ సత్యం వైట్‌హౌస్ వేదికగా, ప్రపంచ మాధ్యమాల సాక్షిగా ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీకి సంపూర్ణంగా అర్థమైవుంటుంది. హెూంవర్క్ ఎగ్గొట్టిన కుర్రాడిని మందలించినట్టు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్, ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ విరుచుకుపడుతుంటే జెలెన్‌స్కీ సంజాయిషీ ఇస్తూనే, అవకాశం చిక్కినప్పుడల్లా తన ఆత్మగౌరవాన్ని కాపాడుకునే ప్రయత్నం చేశారు. ఆయన దయనీయ స్థితిని ప్రత్యక్షంగా తిలకించిన సాధారణ ప్రజానీకం సరే... అంతర్జాతీయంగా చిన్నా పెద్దా దేశాధినేతలందరూ విస్మయపడ్డారు. కాస్త వెనక్కు వెళ్తే జరిగిందంతా వేరు. గత మూడేళ్లుగా ఆయనకు ఎక్కడికెళ్లినా రాజలాంఛనాలు! అమెరికన్ కాంగ్రెస్‌లోనూ, పాశ్చాత్య దేశాల పార్లమెంట్లలోనూ, అవార్డు ప్రదానోత్సవాల్లోనూ, న్యూయార్క్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లోనూ ఆయనకు సాదర స్వాగతాలు!! ఆయన కోరకుండానే మారణాయుధాలూ, యుద్ధ విమానాలూ, డాలర్లూ పెద్దయెత్తున వచ్చిపడ్డాయి. వాటి విలువ ట్రంప్ అంటున్నట్టు 35,000 కోట్ల డాలర్లా, జెలెన్‌స్కీ సవరించినట్టు 11,200 కోట్ల డాలర్లా అన్నది మున్ముందు తేలుతుంది. చిత్ర మేమంటే... ఆయనతో అమర్యాదకరంగా వ్యవహరిస్తున్న ట్రంప్‌ను పల్లెత్తు మాట అనని మీడియా, సూట్‌కు బదులు టీ షర్ట్ వేసుకురావటం అగ్రరాజ్యాధినేతను అవమానించినట్టేనని జెలెన్‌స్కీకి హితబోధ చేసింది! ట్రంప్ తీరు దౌత్యమర్యాదలకు విఘాతమనీ, వర్ధమాన దేశాధినేతను కించపరుస్తూ, ఆధిపత్యం చలాయిస్తూ మాట్లాడటం సరికాదనీ వస్తున్న వాదనలు ముమ్మాటికీ సమర్థించదగినవే. కానీ అమెరికా వ్యవహార శైలి గతంలో కూడా భిన్నంగా లేదు. మర్యాదలివ్వటం మాట అటుంచి గిట్టని పాలకులను పదవీచ్యుతుల్ని చేయటం, తిరుగుబాట్లకు ప్రోత్సహించటం రివాజు. కాకపోతే ట్రంప్ బహిరంగంగా ఆ పని చేశారు. అమెరికా చరిత్రనూ, పాశ్చాత్య దేశాల తీరుతెన్నులనూ చూస్తే ఎన్నో ఉదాహరణలు దొరుకుతాయి. 1946-49 మధ్య గ్రీస్‌లో రాచరిక నియంతృత్వంపై చెలరేగిన తిరుగుబాటును అణచటానికి అప్పటి అమెరికా అధ్యక్షుడు ట్రూమన్ సైన్యాన్ని తరలించారు. క్యూబా, చిలీ, వియత్నాం, ఇరాన్ వగైరాల్లో ప్రభుత్వాలను కూలదోసి తనకు అనుకూలమైనవారిని ప్రతిష్ఠించేందుకు అమెరికా ఎన్ని ప్రయత్నాలు చేసిందో తెలుసుకుంటే దిగ్భ్రాంతి కలుగుతుంది. ప్రచ్ఛన్న యుద్ధకాలంలో మనల్ని చీకాకు పరిచేందుకు పాకిస్తాన్‌లో సైనిక తిరుగుబాట్లకు ఉసి గొల్పింది అమెరికాయే. ప్రభుత్వాల కూల్చివేతకు క్యూబాలోనూ, ఇతరచోట్లా పన్నిన పథకాలను రిటైర్డ్ సీఐఏ అధికారులు ఏకరువు పెట్టారు. ఈ పరంపరలో పాశ్చాత్య దేశాలు అమెరికాతో కలిసి కొన్నీ, సొంతంగా కొన్నీ చేశాయి. మన దేశంలో దాదాపు 200 ఏళ్లు అధికారం చలాయించి ఇక్కడి సంపదను బ్రిటన్ కొల్లగొట్టింది. ఆ దేశమే 1982లో ఫాక్‌ల్యాండ్ ద్వీపసముదాయం కోసం అర్జెంటీ నాపై యుద్ధం చేసి ఆక్రమించింది. ఇంకా 1990-91 నాటి గల్ఫ్ యుద్ధం, 1992-95 మధ్య కొన సాగిన బోస్నియా యుద్ధం, 1999లో కొసావో యుద్ధం, 2001లో ఉగ్రవాదంపై యుద్ధం పేరుతో మొదలెట్టి 2021 వరకూ సాగించిన అఫ్గాన్ యుద్ధం, 2003-2011 మధ్య సాగిన ఇరాక్ యుద్ధం, 2011లో జరిగిన లిబియా దురాక్రమణ... ఇవన్నీ అమెరికా-పాశ్చాత్య దేశాలు 'నాటో' ఛత్ర ఛాయలో సాగించిన యుద్ధాల్లో కొన్ని. ఈ దేశాల్లో మానవ హక్కుల హననం జరుగుతున్నదనీ, ప్రభుత్వాలు నియంత పోకడలు పోతున్నాయనీ సంజాయిషీ ఇచ్చారు. కానీ అక్కడ పౌరులు లేరా... వారు తిరగబడలేరా? వాదోపవాదాల మధ్యన జెలెన్‌స్కీని ఉద్దేశించి 'మీ దగ్గర పేకముక్కలు అయిపోయాయి' అన్నారు ట్రంప్. అది వాస్తవం. ఒక వ్యంగ్యచిత్రకారుడు ఆ ఉదంతంపై వేసిన కార్టూన్ మాదిరే ఆయన్ను ఇన్నాళ్లూ అమెరికా, పాశ్చాత్య దేశాలు పేకమేడ ఎక్కించాయి. మారిన పరిస్థితులను జెలెన్‌స్కీ గ్రహించలేకపోతున్నారు. ఒక సార్వభౌమాధికార దేశంపై మరో దేశం విరుచుకుపడటం, దురాక్రమించటం, జనావాసాలను ధ్వంసం చేయటం ముమ్మాటికీ నేరం. ఉక్రెయిన్ విషయంలో రష్యా అధ్యక్షుడు పుతిన్ ఆ తప్పు చేశారు. కానీ అందుకు తన చర్యల ద్వారా దోహదపడింది జెలెన్‌స్కీయే. ఈ పోకడలు నివారించాలనీ, ఆయనకు మద్దతునీయటంకాక, చర్చల ద్వారా పరిష్కరించు కొమ్మని నచ్చజెప్పాలనీ పుతిన్ కోరినప్పుడు అమెరికా, పాశ్చాత్య దేశాలు ముఖం చాటేశాయి. ట్రంప్ తన పూర్వాశ్రమంలో రియాలిటీ షోలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచేవారు. ఇప్పుడు వైట్ హౌస్ ఉదంతం ఆ మాదిరి ప్రదర్శనే. తాను పుతిన్‌తో చేతులు కలపటం సరైందేనని అమెరికా ప్రజా నీకం అనుకునేలా చేయటమే ట్రంప్ లక్ష్యం. అది నెరవేరిందో లేదోగానీ ఉక్రెయిన్ కోసం పాశ్చాత్య దేశాలు ఏకమవుతున్న సూచనలు కనబడుతున్నాయి. సైన్యాన్ని కూడా తరలిస్తామంటున్నాయి. కానీ జెలెన్‌స్కీ ఒక సంగతి గ్రహించాలి. ఎవరి మద్దతూ ఉత్తపుణ్యానికి రాదు. ఉక్రెయిన్ నేల ఒడిలో నిక్షిప్తమైవున్న అపురూప ఖనిజాలు, ఇతర ప్రకృతి సంపదపైనే ఎవరి దృష్టి అయినా. ఇవాళ మద్దతు నిస్తామంటున్న పాశ్చాత్య దేశాలు రేపన్నరోజు అమెరికాతో రాజీపడితే ఉక్రెయిన్‌కు మళ్లీ సమస్యలే. నిన్నటివరకూ మద్దతిచ్చిన అమెరికా స్వరం మార్చడాన్ని చూసైనా యూరప్ దేశాలను నమ్ముకుంటే ఏమవుతుందో జెలెన్‌స్కీ గ్రహించాలి. రష్యాతో శాంతి చర్చలకు వేరే ప్రత్యామ్నాయం లేదు. ఇకపై స్వతంత్రంగా వ్యవహరించగలమన్న అభిప్రాయం కలగజేస్తే, దురాక్రమించిన భూభాగాన్ని వెనక్కివ్వాలని రష్యాను డిమాండ్ చేస్తే జెలెన్‌స్కీకి అన్నివైపులా మద్దతు లభిస్తుంది.

# ఇది చట్టబద్ధ హత్య!



పొట్ట చేతబట్టుకుని గల్ఫ్ దేశాలకు వలసపోయే కార్మికుల విషాద గాథలు మనకు కొత్తగాదు. జీవితాలు సవ్యంగా వెళ్తే సరేగానీ... ఒకసారంటూ సమస్యల్లో చిక్కుకుంటే అక్కడ నరకం చవి చూడక తప్పదని తరచు వెల్లడయ్యే ఘోర ఉదంతాలు చెబుతాయి. తాజాగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) రాజధాని అబుధాబీలో చేయని నేరానికి ఉరికంబం ఎక్కిన ఉత్తరప్రదేశ్ యువతి షెహజాదీ ఉదంతం మరింత దారుణమైనది. నాలుగు నెలల శిశువును హత్య చేసిందని ఆరోపిస్తూ మోపిన కేసులో ఆమె వాదనలన్నీ అరణ్య రోదనలు కాగా చివరకు గత నెల 15న అక్కడి ప్రభుత్వం ఆ యువతి ఉసురు తీసింది. జవాబుదారీతనం ఏమాత్రం లేని వ్యవస్థలతో నిండిన యూఏఈలో వలస కార్మికులకు వీసమెత్తు విలువుండదు. వారి ప్రాణాలకు పూచీ ఉండదు. కానీ మన దేశం నుంచి వలసపోయే వారిలో అత్యధికులు ఎంచుకునేది యూఏఈనే. ఒక లెక్క ప్రకారం అక్కడ 35 లక్షలకు పైగా భారతీయ వలస కార్మికులున్నారు. ఆ దేశ జనాభాలో వీరి వాటా దాదాపు 33 శాతం. ఈ కార్మికుల్లో అత్యధికులు నివసించేది అబుధాబీలోనే. వలస కార్మికుల రక్షణ కోసం మన దేశం చర్యలు తీసుకుంటున్న మాట వాస్తవమే అయినా అవి చాలినంతగా లేవు. మనకు యూఏఈతో ద్వైపాక్షిక కార్మిక ఒప్పందాలున్నాయి. ప్రవాసీ బీమా యోజన కింద తప్పనిసరి ఇన్సూరెన్స్ పథకం ఉంది. కార్మికుల హక్కులు కాపాడటానికీ, వలసల క్రమబద్ధీకరణకూ ఈ%-%మైగ్రేట్ వ్యవస్థ ఉంది. కానీ ఇవేవీ షెహజాదీని కాపాడలేకపోయాయి. చిన్ననాడు ముఖంపై కాలిన గాయాలవల్ల ఏర్పడ్డ మచ్చలను తొలగించుకోవాలని ఆరాటపడి ఆమె ఒక మాయగాడి వలలో చిక్కుకుంది. యూఏఈలో ఉన్న తన బంధువుల ద్వారా అక్కడ ప్లాస్టిక్ సర్జరీ చేయించుకోవచ్చని అతగాడు నమ్మించి షెహజాదీ నుంచి రూ. 3 లక్షలు, బంగారు నగలు తీసుకుని ఆమెను 2021 చివరిలో అబుధాబీకి పంపాడు. శస్త్రచికిత్స మాట వదిలి ఒక ఇంట్లో పని మనిషిగా చేర్చాడు. ఆ ఇంటి యజమాని భార్య ఒక శిశువుకు జన్మనిచ్చాక అదనంగా శిశు సంరక్షణ భారం కూడా పడింది. నాలుగు నెలలున్న శిశువు వ్యాక్సిన్ వికటించి మరణిస్తే షెహజాదీపై హత్యా నేరం మోపారు. 2022 డిసెంబర్‌లో ఈ ఘటన జరిగిన నాటి నుంచీ దర్యాప్తు పేరుతో ఆమెను జైలు పాలు చేసిన పోలీసులు 2023 ఫిబ్రవరిలో లాంఛనంగా అరెస్టు చేశారు. కోర్టులో విచారణ తంతు నడిపించి ఆమెను దోషిగా తేల్చారు. ఈ క్రమమంతా మన ప్రభుత్వ యంత్రాంగం, యూఏఈలోని మన రాయబార కార్యాలయం ఏం చేశాయన్నదే ప్రశ్న. శిశు మరణానికి కారణం స్పష్టంగా కనబడు తోంది. ఒక్కోసారి వ్యాక్సిన్లు శిశువులకు ప్రాణాంతకం కావటం అసాధారణమేమీ కాదు. ఆ మరణం వ్యాక్సిన్ వల్ల జరిగిందా లేక షెహజాదీయే శిశువుకు హాని తలపెట్టిందా అన్నది పోస్టు మార్టం జరిపితే వెల్లడయ్యేది. కానీ ఆ శిశువు తండ్రి అందుకు ఒప్పుకోలేదట. కనుక షెహజాదీని కోర్టులు దోషిగా నిర్ధారించాయి! సరైన ప్రయత్నాలు జరిపివుంటే న్యాయం జరిగేదేమో! రాష్ట్రపతి, ప్రధాని మొదలుకొని అన్ని స్థాయుల్లోనూ మొరపెట్టుకుంటూనే ఉన్నామని, వినతి పత్రాలు ఇస్తూనే ఉన్నామని కానీ సరైన స్పందన లేదని షెహజాదీ తండ్రి షబ్బీర్ ఖాన్ అంటున్నారు. ఆఖరికి తమ కుమార్తె బతికుందో లేదో చెప్పమని ప్రభుత్వాన్ని ఆదేశించాలని కోరుతూ ఆమె తండ్రి ఢిల్లీ హైకోర్టును ఆశ్రయిస్తే తప్ప నిజమేమిటో వెల్లడి కాలేదు. శస్త్ర చికిత్స కోసం వెళ్లిన యువతిని బలవంతంగా పనికి కుదుర్చుకోవటమేగాక ఆమెపై హత్యా నేరం మోపటం, కింది కోర్టు విధించిన శిక్షను ఉన్నత న్యాయస్థానం కనీస ఆలోచన లేకుండా ఖరారు చేయటం అమానవీయం. ప్రభుత్వం అంతకన్నా బాధ్యతారహితంగా వ్యవహరించింది. గత నెల 15న మరణశిక్ష అమలు చేయగా, 17న రివ్యూ పిటిషన్ దాఖలైనప్పుడు సైతం కేసును పరిశీ లిస్తున్నామన్న జవాబే ఇచ్చింది. మరణశిక్ష అమలైనట్టు 28నగానీ మన రాయబార కార్యాలయానికి చెప్పలేదు. కేసు విషయంలో చేయగలిగిందంతా చేశామని మన విదేశాంగ శాఖ వివరిస్తోంది. ఆమె తరఫున క్షమాభిక్ష పిటిషన్ దాఖలు చేయించామని, చట్టాలు కఠినంగా ఉండటంతో కాపాడలేక పోయామని అంటున్నది. కానీ రెండేళ్లుగా నలుగుతున్న ఈ కేసు ఐక్యరాజ్యసమితి మానవహక్కుల సంఘం, ఇతరత్రా హక్కుల సంఘాల దృష్టికి వెళ్లిందో లేదో తెలియదు. ఉసురు తీసేముందు చివరి కోరికగా తల్లిదండ్రులతో మాట్లాడించినా అది రెండు నిమిషాల ముచ్చటే అయింది. సంపన్నవంతమైన దేశంలో కాయకష్టం చేస్తే మంచి సంపాదన ఉంటుందని భావించి చాలా మంది అక్కడికి వెళు ్తంటారు. కానీ 50 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రతలో అత్యంత దారుణమైన పరి స్థితుల్లో పనిచేయాలని, అక్కడ అమల్లోవున్న కఫాలా వ్యవస్థ ప్రకారం వారి వీసాలు యజమానులకు అనుసంధానించి వస్తాయని, దిగినవెంటనే వారు పాస్‌పోర్టులు స్వాధీనం చేసుకుంటారని, అందువల్ల మరోచోట పని వెదుక్కోవటం అసాధ్యమని చాలామందికి తెలియదు. అధిక గంటలు పనిచేయించుకోవటం, వేతనాలు ఎగ్గొట్టడం, సామాజిక భద్రత పథకాలు లేకపోవటం వలస కార్మి కుల బతుకును దుర్భరం చేస్తోంది. ఈ విషయంలో యూఏఈతో మాట్లాడి తగిన చట్టాలు అమలయ్యేలా చూడటం, అక్కడ క్రిమినల్ కేసుల్లో చిక్కుకున్న మన కార్మికుల వివరాలు ఎప్పటికప్పుడు అందించే వ్యవస్థ అందుబాటులోకి తీసుకురావటం అవసరమని చెప్పాలి. వలసపోయే కార్మికులకు అక్కడ పొంచివుండే ప్రమాదాల గురించి అవగాహన పెంచాలి. షెహజాదీని కాపాడుకోలేక పోయినా, ఆ స్థితి మరెవరికీ రాకుండా కేంద్రప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

# అసలు..బిచ్చగాళ్లెవరు?




ఎన్నికల్లో గెలుపు కోసం రాజకీయ పార్టీలు ఉచితంగా తాయిలాలు ఎరచూపుతుండంపై ఓవైపు చర్చ జరుగుతుండగా, ప్రజల్లో అడుక్కునే అలవాటు పెరుగుతోందని మధ్యప్రదేశ్ పంచాయతీ, గ్రామీణాభివృద్ధి మంత్రి ప్రహ్లాద్ సింగ్ పటేల్ ఆదివారం సంచలన వ్యాఖ్యలు చేశారు.ప్రజలంటే ఎంత చులకనభావమో ఆయన మాటల్ని బట్టి అర్థం చేసుకోవచ్చు. నయా ఉదారవాద విధానాలు అంతిమదశకు చేరుకుంటున్న నేపథ్యంలో ఏలినవారి లీలావిన్యాసాలివి. తమ యజమానులైన కార్పొరేట్, బహుళజాతి సంస్థల ప్రయోజనాలకోసం, అసాంఖ్యాకులైన పేదల నోటికాడి కూడూ లాగేసుకునే కుతంత్రాలివి. "ప్రభుత్వాన్ని అడుక్కోవడం ప్రజలకు అలవాటుగా మారింది. స్టేజీమీద మెడలో దండేసి, చేతిలో అర్జీ పెట్టడం పరిపాటిగా మారిపోయింది. ఇది మంచి అలవాటు కాదు. అడగడానికి బదులు.. ఇవ్వడం నేర్చుకోండి. అప్పుడు జీవితం ఆనందంగా ఉండడంతో పాటు మంచి సమాజం సొసైటీ నిర్మితమవుతుంది" అని హితోక్తులు పలికారు. "ఉచితాలపై ఎక్కువగా ఆధార పడకూడదని, అలా చేస్తే సమాజం బలహీనపడుతుంది" అని మంత్రి వ్యాఖ్యలు చేశారు. ఇది సంక్షేమరాజ్యమన్న మౌలిక సూత్రాన్నే మరిచి, అదే దేశాభివృద్ధికి ఆటంకమనడంలోని ఉద్దేశమేమిటి? నిజంగా పేదలకిచ్చే ఈ అరకొరా సంక్షేమమే ఆర్థికవ్యవస్థకు భారంగా మారిందా? మరి రాయితీలు, ప్రోత్సాహకాల పేరుతో పెద్దలకిచ్చే కానుకల మాటేమిటి? ఇప్పటికే పేదలకందుతున్న అరకొర సంక్షేమ పథకాలకు భారీగా కోతలు పడుతున్నాయి. ఇప్పుడు ఉచితానుచితాల గురించి చర్చలేపి ఏకంగా వాటిని రద్దుకే సిద్ధమయ్యారు వీరు. అయినా ఈ ప్రభుత్వాలు పెద్దలకిచ్చే ఉచితాలతో పోలిస్తే పేదలకిచ్చే ఉచితాలు ఏపాటివి? ఆకలితో ఉన్న వారికి అన్నం పెట్టడం మాని, అజీర్తితో ఉన్న వారికి కుక్కి కుక్కి తినిపించడాన్ని ఏమనాలి? ఇలాంటి విధానాల ఫలితమే కదా అసంఖ్యాకుల అర్థాకలి జీవితాలు? వ్యవసాయ సంక్షోభం నానాటికి తీవ్రమై కోట్లాది మంది ఆ రంగాన్ని వదిలేస్తున్నారు. యువతకు కొత్త ఉద్యోగాలు లేవు. ఉన్న అరకొర ఉపాధిలో భద్రత లేదు. ఈ పరిస్థితుల్లో, ఇప్పటికే అడ్డూ అదుపూ లేకుండా పెరిగిన ధరలతో జనం అల్లాడుతుంటే%ొ%. నిత్యావసరాలకు తోడు, శ్మశానంలో కర్మకాండలపై కూడా జీఎస్‌టీ విధించి పేదల ఉసురు తీస్తున్న ఘనత ఈ పెద్దలదే కదా. ఏలినవారు మోపుతున్న ఈ భారాల ముందు వీరికిచ్చే ఉచితాలు ఏపాటివి? "ఈ బిచ్చగాళ్ల సైన్యం సమాజాన్ని బలోపేతం చేయడం లేదు.. బలహీన పరుస్తున్నది. ఉచితాలకు ఆకర్షితులవడం.. అమరులకు ఇచ్చే గౌరవం కాదు. వాళ్ల సిద్ధాంతాలకు అనుగుణంగా నడుచుకోవడమే వాళ్లకు ఇచ్చే నిజమైన గౌరవం. అమరులు ఎవరైనా అడుక్కున్నట్టు చరిత్రలో ఉందా?" అని ప్రశ్నించారు. ఆయన చెప్పిన అమరులెవరూ ప్రజలను బిచ్చగాళ్లుగా చూడలేదు."నర్మదా పరిక్రమ యాత్రికుడిగా నేను దానం అడిగాను. కానీ నాకోసం ఎప్పుడూ ఏదీ ఎవరినీ అడగలేదు. నాకు ఏదైనా ఇచ్చానని ఎవరూ చెప్పలేరు" అంటూ తన సచ్ఛీలత నిరూ పించుకునే ప్రయత్నం చేశారు. సంక్షేమపథకాలను అడ్డుపెట్టుకుని అధికారంలోకి రావాలన్న యావే తప్ప, ఈ ఉచితాల వల్ల ఆర్థిక వ్యవస్థ నాశనమవుతుందన్న ధ్యాసే ప్రతిపక్షాలకు లేదని సాక్షాత్తు ప్రధానమంత్రే శెలవిచ్చారు. ఇది పన్ను చెల్లింపుదారుల డబ్బును వృథా చేయడమేనని వాపోయారు. (ఆచెల్లింపుదారులు ప్రజలేనన్న సంగతి మరిచిపోయారు) ఇవన్నీ పలుకుతున్నది ప్రధానీ, పాలకపార్టీ నేతలే అయినా పలికిస్తున్నది మాత్రం కార్పొరేట్లేనన్నది విజ్ఞుల మాట! ఇవాళ పాలకులే ప్రజలను బిచ్చగాళ్లుగా, తాము దానగుణ సంపన్నులుగా భావిస్తున్నారు. అందుకే సంక్షేమ కార్యక్రమాల్ని తమ ఔదార్యంగా ప్రకటించుకుంటున్నారు. ఇది ఉదారత కాదు, ప్రభుత్వ బాధ్యత. ప్రజలు కట్టే పన్నులతో ప్రజల సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం పాలకుల కర్తవ్యం. అధికారంలో ఉన్నవారు తమ జేబులోంచి ఖర్చు పెట్టడం లేదు. జనం డబ్బునే వెచ్చిస్తున్నారు. అయినప్పటికీ ఉద్యోగులకు, కార్మికులకు జీతాలు పెంచడం, కళాశాలలు, ఆస్పత్రులు స్థాపించడం, పెన్షన్లు మంజూరు చేయడం, రేషన్ సరుకులు సరఫరా చేయడం తమ దానగుణశీలానికి, ఉదారబుద్ధికి సంకేతంగా చెప్పుకుంటున్నారు. ప్రజల డబ్బుతో చేపట్టే పథకాలకు తమ పేరు పెట్టుకొని అపర దానకర్ణులుగా గొప్పలకు పోతున్నారు. వ్యక్తులే గాక ప్రభుత్వాలు సైతం దానం చేస్తున్నట్టుగా మాట్లాడటం, వ్యవహరించడం విదూషకత్వం. "ఓట్ల కోసం ప్రజలను అడుక్కోవడానికి త్వరలో వాళ్లే వస్తారు" అన్న సంగతి ఇప్పుడు ప్రజలు గుర్తుంచుకోవాలి.